


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 201 | సోమవారం 27- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


బాలకృష్ణను పరామర్శించిన సీఎం చంద్రబాబు..
ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా



## సైబర్ దాడులపై ఎంపీలకు హరివంశ్ హెచ్చరిక

సైబర్ దాడులపై కొత్త ఎంపీలకు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ హెచ్చరిక

డిజిటల్ పరికరాల లాగిన్ వివరాలు సభ ఆస్తులని స్పష్టీకరణ

పాత పార్లమెంటరీ చర్చలు, సంప్రదాయాలు అధ్యయనం చేయాలని సూచన




## నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్..

పరీక్షల సంస్కరణలకు నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్

విశ్వసనీయ, పారదర్శక వ్యవస్థ ఏర్పాటు లక్ష్యమని ప్రకటించిన ప్రధాని

ఈ టాస్క్‌ఫోర్స్ నివేదిక ఆధారంగా భవిష్యత్ చర్యలు ఉంటాయని వెల్లడి



## కర్నూలులో బ్యాడ్మింటన్ అకాడమీ సమీపంలో కాల్పుల కలకలం



కర్నూలు నగరంలో గాల్లోకి కాల్పుల ఘటన

వీఆర్ఎన్ బ్యాడ్మింటన్ అకాడమీ వద్ద కాల్పులు జరిపిన దుండగులు

శబ్దాలు విని భయాందోళనకు గురైన స్థానికులు

కారులో పరారైన నిందితుల కోసం పోలీసుల గాలింపు

సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం

కర్నూలు నగరంలో ఆదివారం చోటుచేసుకున్న కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. నగరంలోని వీఆర్ఎన్ బ్యాడ్మింటన్ అకాడమీ సమీపంలో కారులో వచ్చిన ఇద్దరు ఆగంతకులు గాల్లోకి కాల్పులు జరిపారు. ఒక్కసారిగా తుపాకీ శబ్దాలు వినిపించడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే, కారులో వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు

## కూటమి పాలనకు రెండేళ్లు

### రేపటి నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం...



రెండేళ్ల కూటమి పాలనపై రేపటి నుంచి 45 రోజుల పాటు డోర్ టు డోర్ ప్రచారం

ప్రభుత్వ విజయాలను, హామీల అమలును ప్రజలకు వివరించాలని నేతలకు చంద్రబాబు ఆదేశం

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవడమే లక్ష్యంగా పనిచేయాలని సూచన

అనుచరులుగా కాదు, నాయకులుగా ఎదగాలి

## కృష్ణా జిల్లాలో నారా లోకేశ్ పర్యటన...



సోమవారం (జులై 27) కృష్ణా జిల్లాలో పర్యటించనున్న మంత్రి నారా లోకేశ్
పెనమలూరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు
పునాదిపాడులో నూతన బాలికల జూనియర్ కళాశాల భవనం ప్రారంభోత్సవం
టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశంలో భేటీ

## ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు.. జూరాలకు పోటెత్తిన వరద

జూరాల ప్రాజెక్టును తాకిన కృష్ణా జలాలు

ప్రాజెక్టులోకి 22,600 క్యూసెక్కుల వరద ప్రవాహం

ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో నీటి విడుదల



## విద్యార్థులపై ప్రాణాంతక దాడికి అనుమతిచ్చింది మీరు కాదా?



కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లేఖ

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై దాడిని ఖండించిన రాహుల్

శాంతియుత నిరసనపై పెల్లెట్ గన్లు వాడారని తీవ్ర ఆరోపణ

దాడికి అనుమతి ఎవరు ఇచ్చారో చెప్పాలని లేఖలో డిమాండ్

మహిళా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకున్నారని విమర్శ

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత వారం విద్యార్థులపై జరిగిన పోలీసు దాడి ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. విద్యార్థులపై జరిగిన ఈ "క్రూరమైన దాడి"కి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఆయన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆదివారం ఒక లేఖ రాశారు. ఈ దాడిలో ప్రాణాంతకమైన పెల్లెట్ గన్లను ప్రయోగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, జూలై 20న జంతర్ మంతర్ వద్ద "న్యాయమైన, జవాబుదారీతనంతో కూడిన విద్యా వ్యవస్థ" కోసం విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టారని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు.

## 'భోగాపురం'లో ప్రధాని 2 గంటల పర్యటన



1న విమానాశ్రయం ప్రారంభోత్సవం, బహిరంగ సభకు మోదీ హాజరు

షెడ్యూల్ ఖరారు.. మంత్రుల సమీక్ష

విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ హరిత విమానాశ్రయం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సుమారు 2గంటలకుపైగానే ఇక్కడ పర్యటించనున్నారు. ఆగస్టు 1, శనివారం ఉదయం 10.45 నుంచి మొధ్యాహ్నం 1.05 వరకు భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ రోజు ఉదయం 10.45కు ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రధానికి స్వాగతం పలుకుతారు. అనంతరం, భోగాపురం ఎయిర్‌పోర్టు టెర్మినల్ భవనానికి ప్రధాని చేరుకుంటారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులు కూచిపూడి నృత్యంతో ప్రధానికి ఘన స్వాగతం పలుకుతారు.

# కూటమి పాలనకు రెండేళ్లు: రేపటి నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం...

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రేపటి నుంచి (సోమవారం) 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 'డోర్ టు డోర్' కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ ముఖ్యనేతలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మంత్రుల నుంచి బూత్ స్థాయి కన్వీనర్ల వరకు పార్టీ యంత్రాంగం మొత్తం ఈ అవుట్ రీచ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని గుర్తుచేశారు. "94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లతో మనం గెలిచాం. నాటి ప్రభుత్వ విధ్వంసం, ఘోర తప్పిదాల వల్లే 151 సీట్ల పార్టీ 11 సీట్లకు పడిపోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. కూటమి పార్టీల పోరాటాలు, ఎన్నికల వ్యూహాల వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని తెలిపారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. "ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఎలాగైతే ప్రతి ఇంటికీ వెళ్లారో, ఇప్పుడు కూడా అదే విధంగా వెళ్లి మనం ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తున్నామో చెప్పాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి" అని సూచించారు.

**నాకు కావాల్సింది అనుచరులు కాదు!** పార్టీలో నాయకత్వ పటిమను పెంచుకోవాల్సిన ఆవశ్యకతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "నాకు కావాల్సింది అనుచరులు కాదు, పార్టీకి నాయకులు కావాలి. సమస్యలకు పరిష్కారం చూపే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేస్తూ ప్రజలు, కార్యకర్తలతో సన్నిహితంగా మెలగాలి" అని ఆయన హితవు పలికారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు. గొడ్డలి పార్టీవిధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని చంద్రబాబు కోరారు. "ఘోర ఓటమి చవిచూసినా ఆ పార్టీ ఇప్పటికీ సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది. వారి విధ్వంసకర విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి. యువతను వారు ఏ విధంగా నిర్వీర్యం చేశారో, యువత భవిత కోసం కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని ఆయన అన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమైతేనే ప్రతిపక్ష కుట్రలను ఎండగట్టగలమని స్పష్టం చేశారు. "మళ్లీ కూటమి అధికారంలోకి రావడం ఖాయం, కానీ ఏమరుపాటు వద్దు. రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం కొనసాగాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ వివరించాలి" అని ఉద్ఘాటించారు. ప్రజల్లో ఉండటాన్ని ప్రతి నాయకుడు బాధ్యతగా స్వీకరించాలని కర్తవ్య బోధ చేశారు.

## కర్నూలులో బ్యాడ్మింటన్ అకాడమీ సమీపంలో కాల్పుల కలకలం

అకాడమీ వద్దకు చేరుకుని గాల్లోకి కాల్పులు జరిపారు. ఆ శబ్దాలకు స్థానికులు కేకలు వేయడంతో, దుండగులు వెంటనే తమ కారులో అక్కడి నుంచి వేగంగా పరారయ్యారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అసలు కాల్పులు ఎందుకు జరిపారు, దీని వెనుక ఉన్నవారెవరు అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. నిందితులను గుర్తించేందుకు పోలీసులు సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## 'భోగాపురం'లో ప్రధాని 2 గంటల పర్యటన

తర్వాత భోగాపురం విమానాశ్రయాన్ని పీఎం పరిశీలిస్తారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీపులో బహిరంగ సభా వేదికకు చేరుకుంటారు. విమానాశ్రయం ప్రారంభోత్సవం, శిలా ఫలకం ఆవిష్కరణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఇలా మొత్తం 2గంటలకుపైగా ప్రధాని భోగాపురం పర్యటనలో పాల్గొంటారు. ఇదిలావుంటే, విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్ధనరెడ్డి, గుమ్మిడి సంధ్యారాణి సమీక్షించారు. విమానాశ్రయం ప్రారంభం అనంతరం నిర్వహించే సభ విషయంలో కచ్చితమైన ప్రణాళికతో వ్యవహరిస్తున్నామని, పొరపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రులు తెలిపారు. ప్రధానికి స్వాగత ఏర్పాట్లు, కార్యాచరణ, రక్షణ చర్యలు, సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వాహనాల రద్దీ, వాహనాల మళ్లింపు, భోజనం, వసతులు, వీవీఐపీ, వీఐపీ పాసుల జారీ తదితర అంశాలతో పాటు భారీ జన సమీకరణపై చర్చించారు. బాలికల థింసా నృత్యంతో ప్రధానికి స్వాగతం పలకాలని సూచించారు.

## బాలకృష్ణను పరామర్శించిన సీఎం చంద్రబాబు.. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా

**హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలకృష్ణ**

**బావమరిదిని పరామర్శించిన సీఎం చంద్రబాబు నాయుడు**

**బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడిన సీఎం**

**గత వారం షూటింగ్‌లో మోకాలికి గాయపడటంతో శస్త్రచికిత్స**

**ప్రస్తుతం బాలకృష్ణ ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపిన వైద్యులు**

హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను సీఎం చంద్రబాబు నాయుడు ఇవాళ పరామర్శించారు. గత వారం సినిమా షూటింగ్‌లో గాయపడిన బాలకృష్ణకు ఇటీవల మోకాలికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చంద్రబాబు.. తన బావమరిది అయిన బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఎంత వేగంగా కోలుకుంటున్నదీ వాకబు చేశారు. అనంతరం వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి బాలకృష్ణకు అందిస్తున్న చికిత్స, తదుపరి పునరావాస ప్రణాళికల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 21న రాజమండ్రిలో గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓ సినిమా షూటింగ్‌లో పాల్గొన్నప్పుడు బాలకృష్ణ ప్రమాదవశాత్తు గాయపడ్డారు. ఆయన ఎడమ మోకాలికి తీవ్ర గాయం కావడంతో మరుసటి రోజే ఆయన్ను ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు తరలించి ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షల అనంతరం బాలకృష్ణ ఎడమ కాలి క్వాడ్రిసెప్స్ టెండన్ (తొడ కండరాన్ని మోకాలి చిప్పకు కలిపే కణజాలం) చిరిగిందని, మోకాలికి ఇరువైపులా ఉన్న సహాయక కణజాలాలు కూడా దెబ్బతిన్నాయని వైద్యులు నిర్ధారించారు. దీంతో ఈ నెల 23న వైద్యులు ఆయనకు విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేశారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ ఆపరేషన్‌లో గాయం చుట్టూ పేరుకుపోయిన రక్తాన్ని తొలగించి, చిరిగిన టెండన్‌ను మోకాలి చిప్పకు తిరిగి అతికించామని, దెబ్బతిన్న కణజాలాలకు మరమ్మతులు చేశామని ఆసుపత్రి వర్గాలు మెడికల్ బులెటిన్‌లో తెలిపాయి. ప్రస్తుతం బాలకృష్ణ ఆరోగ్యం నిలకడగా ఉందని, నిపుణుల బృందం పర్యవేక్షణలో ఉన్నారని పేర్కొన్నాయి.

## ఒక రాజీనామా.. ఆరు రాజకీయ పాఠాలు: ప్రభుత్వాన్ని కదిలించిన యువత ఉద్యమం

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా... ఇది కేవలం ఒక మంత్రి పదవి నుంచి వైదొలగడం కాదు. అజేయమని భావించే ప్రభుత్వానికి, రాజకీయాలపై ఆసక్తి లేదనుకునే యువతరం రుచి చూపించిన ఓ రాజకీయ గుణపాఠం. నాయకుడు లేని ఈ నిరసన, డిజిటల్ యుగపు రాజకీయాలకు సరికొత్త భాష్యం చెప్పింది. దేశవ్యాప్తంగా లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిన 'నీట్' సంక్షోభం చివరకు కేంద్రంలో తొలి వికెట్‌ను పడగొట్టింది. ఈ పరిణామం నుంచి పాలకులు, రాజకీయ పార్టీలు నేర్చుకోవాల్సిన కీలక పాఠాలు ఇవి.

**యువశక్తిని తక్కువ అంచనా వేయొద్దు**రాజకీయాలపై ఆసక్తి లేని 'జెన్-జీ' తరం అని ముద్ర వేయబడిన యువత, తమ భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై ఎంత తీవ్రంగా స్పందిస్తారో ఈ ఉద్యమం కళ్లకు కట్టింది. వారు రోడ్లపైకి రాలేదు, ధర్నాలు చేయలేదు. కానీ తమ చేతిలోని స్మార్ట్‌ఫోన్‌నే ఆయుధంగా చేసుకొని ప్రభుత్వాన్ని గడగడలాడించారు. యువత ఆకాంక్షలను విస్మరిస్తే, వారి ఆగ్రహం పెను తుఫానుగా మారుతుందని ఇది నిరూపించింది.

**డిజిటల్ యుగపు ఆయుధం – సోషల్ మీడియా** ఈ ఉద్యమానికి ఒక నిర్దిష్టమైన నాయకుడు లేడు, పార్టీ లేదు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్, ట్విట్టర్ హ్యాష్‌ట్యాగ్‌లు, వాట్సాప్ గ్రూపులే ఈ ఉద్యమానికి వేదికలయ్యాయి. మీమ్స్ చురకత్తుల్లా, వీడియోలు నిప్పుకణాల్లా వ్యాపించి, దేశవ్యాప్తంగా విద్యార్థులను, తల్లిదండ్రులను ఏకతాటిపైకి తెచ్చాయి.

## కావేరి సెగ.. కర్ణాటకకు నిలిచిన తమిళనాడు బస్సులు

**కన్నడ సంఘాల నిరసనల నేపథ్యంలో కర్ణాటకకు బస్సు సర్వీసులు నిలిపివేత**

**హోసూరు సరిహద్దు వద్ద తమిళనాడు బస్సులను ఆపేసిన అధికారులు**

**బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు తప్పని తీవ్ర ఇబ్బందులు**

**మేకెదాటు ప్రాజెక్టుపై కొనసాగుతున్న వివాదమే కారణం**

**సరిహద్దులో భారీగా పోలీసుల మోహరింపు, భద్రత కట్టుదిట్టం**




కావేరి నదీ జలాల వివాదం మరోసారి రెండు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది. కన్నడ సంఘాలు ఆదివారం నిరసనలకు పిలుపునివ్వడంతో, ముందుజాగ్రత్త చర్యగా తమిళనాడు నుంచి కర్ణాటకకు వెళ్లే బస్సు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశారు. హోసూరు సరిహద్దు వద్ద బస్సులను ఆపేయడంతో బెంగళూరు సహా ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తమిళనాడు నుంచి బయలుదేరిన ప్రభుత్వ బస్సులను హోసూరు బస్ స్టాండ్ వద్దనే అధికారులు నిలిపివేశారు. దీంతో కర్ణాటక వెళ్లాల్సిన ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. చాలామంది స్థానిక టౌన్ బస్సుల్లో తమిళనాడు సరిహద్దు వరకు ప్రయాణించి, అక్కడి నుంచి ఆటోరిక్షాలలో కర్ణాటకలోని అత్తిబెలెకు చేరుకున్నారు. అనంతరం వేరే బస్సులు లేదా ఇతర వాహనాల్లో బెంగళూరుకు తమ ప్రయాణాన్ని కొనసాగించారు. ఈ క్రమంలో ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడటంతో పాటు, వారి ప్రయాణ సమయం కూడా గణనీయంగా పెరిగింది. అయితే, కర్ణాటక నుంచి తమిళనాడుకు వచ్చే బస్సుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదు. బస్సులను మాత్రమే నిలిపివేసిన అధికారులు, ప్రైవేట్ కార్లు, వాణిజ్య వాహనాలు, సరుకు రవాణా వాహనాలను మాత్రం యథావిధిగా అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హోసూరు–అత్తిబెలె సరిహద్దు వద్ద, ఇతర సున్నితమైన ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. దశాబ్దాలుగా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య కావేరి జలాల పంపకాల వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా కావేరి నదిపై మేకెదాటు వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించాలని కర్ణాటక ప్రతిపాదించడంతో ఈ వివాదం మళ్లీ రాజుకుంది. ఈ ప్రాజెక్టు వల్ల తమకు కేటాయించిన నీటి వాటాపై తీవ్ర ప్రభావం పడుతుందని, ట్రిబ్యునల్ ఆదేశాలను ఉల్లంఘించినట్లే అవుతుందని తమిళనాడు మొదటి నుంచి ఈ ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రస్తుతానికి సరిహద్దు ప్రాంతంలో పరిస్థితులను అధికారులు నిశితంగా గమనిస్తూ, భద్రతను కట్టుదిట్టం చేశారు.

## ఆసుపత్రి బెడ్‌పై వైఎస్ షర్మిల.. సర్జరీపై స్పష్టతనిచ్చిన ఏపీ కాంగ్రెస్ చీఫ్

**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు శస్త్రచికిత్స**

**పొత్తికడుపుకు ఆపరేషన్ జరిగిందని స్వయంగా వెల్లడి**

**ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నానని 'ఎక్స్' వేదికగా పోస్ట్**

**ఆందోళన చెందవద్దని పార్టీ కార్యకర్తలు, అభిమానులకు సూచన**

**సర్జరీ కారణంగానే ఇటీవల రాజకీయ కార్యక్రమాలకు దూరం**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆసుపత్రి బెడ్‌పై చికిత్స పొందుతున్న ఆమె ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె ఆరోగ్య పరిస్థితిపై పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో ఆందోళన వ్యక్తమైంది. ఈ ఊహాగానాలకు తెరదించుతూ, తన ఆరోగ్య పరిస్థితిపై షర్మిల స్వయంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పష్టత ఇచ్చారు. తనకు పొత్తికడుపుకు సంబంధించిన ఒక సాధారణ ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నానని తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక పోస్ట్ చేస్తూ.. "ఇటీవల నాకు పొత్తికడుపు ఆపరేషన్ జరిగింది. ప్రస్తుతం నేను బాగున్నాను, చాలా వేగంగా కోలుకుంటున్నాను. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ సమయంలో నా కోసం ప్రార్థనలు చేసిన వారికి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమ, ఆదరణ, ఆశీస్సులు నాకు ఎంతో బలాన్నిచ్చాయి" అని పేర్కొన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె భరోసా ఇచ్చారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి షర్మిల రాష్ట్ర రాజకీయాల్లో చాలా చురుగ్గా ఉంటున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అయితే, గత కొంతకాలంగా ఆమె ప్రత్యక్ష రాజకీయ కార్యక్రమాల్లో కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా 'నీట్' పేపర్ లీక్ వ్యవహారంపై నిరసనలు జరుగుతున్న సమయంలో ఆమె గైర్హాజరుపై పలువురు ప్రశ్నించారు. అయితే, ఆ సమయంలో ఆమె ట్విట్టర్ ద్వారా స్పందిస్తూనే ఉన్నారు. తాజాగా ఆమెకు సర్జరీ జరగడమే ఈ విరామానికి కారణమని స్పష్టమైంది. షర్మిల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన తర్వాత పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని, కార్యకర్తల్లో జోష్ పెరిగిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## సైబర్ దాడులపై ఎంపీలకు హరివంశ్ హెచ్చరిక

నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు తమకు కేటాయించిన డిజిటల్ పరికరాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సైబర్ దాడుల నుంచి వాటిని సురక్షితంగా ఉంచుకోవాలని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ సూచించారు. కొత్త సభ్యుల కోసం రెండు రోజుల పాటు నిర్వహించిన 'ప్రారంభ్' ఓరియెంటేషన్ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో ఆదివారం ఆయన ప్రసంగించారు. "సభ్యులకు కేటాయించిన డిజిటల్ పరికరాల లాగిన్ వివరాలు సభా ఆస్తులని, వాటి భద్రతను పర్యవేక్షించడం ప్రతి సభ్యుడి బాధ్యత," అని ఆయన స్పష్టం చేశారు. సభా కార్యకలాపాలు వేగంగా డిజిటలైజ్ అవుతున్న నేపథ్యంలో, సైబర్ దాడులు మరియు అనధికారిక యాక్సెస్ నుండి పరికరాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సభ్యులు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించినప్పుడే, దేశాన్ని సాంకేతిక విప్లవం దిశగా నడిపించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఓరియెంటేషన్ కార్యక్రమం నిరంతర అభ్యాసానికి ఒక ఆరంభం మాత్రమేనని హరివంశ్ పేర్కొన్నారు. సభ్యులు పూర్వపు పార్లమెంటరీ విధానాలను అధ్యయనం చేయాలని, సభలో గతంలో జరిగిన కీలక చర్చలను పరిశీలించాలని సూచించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, అరుణ్ జైట్లీ, చంద్రశేఖర్ వంటి మహోన్నత పార్లమెంటేరియన్ల ప్రసంగాల రికార్డింగులను వీక్షించాలని ఆయన కోరారు. అలాగే, ఇతర దేశాల పార్లమెంటరీ సంప్రదాయాలను సైతం గమనించాలని సభ్యులకు సలహా ఇచ్చారు.

## నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్..

దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, పేపర్ లీక్‌ల ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల సంస్కరణల కోసం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, ఆధార్ రూపశిల్పిగా పేరుగాంచిన నందన్ నీలేకని నేతృత్వంలో ఒక హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ప్రకటించారు. ఈ టాస్క్‌ఫోర్స్ ఇచ్చే నివేదిక ఆధారంగా, భవిష్యత్తులో జరిగే పరీక్షల విశ్వసనీయతను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "విద్యార్థుల భవిష్యత్తు కోసం భారత ప్రభుత్వం నిరంతరం అనేక చర్యలు తీసుకుంటోంది. వారి భవిష్యత్తుతో చెలగాటమాడిన వారు ఇప్పటికే జైళ్లలో మగ్గుతున్నారు. ఫాస్ట్–ట్రాక్ కోర్టులను కూడా ఏర్పాటు చేశాం. కఠినమైన చట్టపరమైన నిబంధనలతో కొత్త చట్టాన్ని పార్లమెంటులో తీసుకురావడానికి కూడా సిద్ధమవుతున్నాం. అయితే, మనం భవిష్యత్తును కూడా చూడాలి. మన పరీక్షా వ్యవస్థ విశ్వసనీయంగా, పారదర్శకంగా ఉండాలి. సాంకేతికతను గరిష్ఠంగా వినియోగించుకోవాలి. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ నిపుణుడు నందన్ నీలేకని నాయకత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం" అని వివరించారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో నీలేకనితో పాటు ఇస్రో మాజీ ఛైర్మన్ ఎస్. సోమనాథ్, ఐబీ మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ చెన్నై డైరెక్టర్ వి. కామకోటి, మాజీ విద్యాశాఖ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్ నిపుణుడు అమృత్ లాల్ మీనా వంటి ప్రముఖులు సభ్యులుగా ఉంటారని అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కమిటీ పరీక్షల సంస్కరణలపై దృష్టి సారించి, వీలైనంత త్వరగా నివేదిక సమర్పిస్తుందని ప్రధాని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ పోటీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, పేపర్లు లీక్ అయ్యాయని ఆరోపిస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నిరసనల కారణంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో, ప్రస్తుతం కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్న ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆదివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. వినయంతో, పూర్తి బాధ్యతాయుతంగా ఈ విధులను నిర్వర్తిస్తానని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. తీవ్రమైన ఆరోపణలు, విద్యార్థుల ఆందోళనలతో విద్యాశాఖ గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రహ్లాద్ జోషి నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది.

## కృష్ణా జిల్లాలో నారా లోకేశ్ పర్యటన...

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ రేపు సోమవారం (జూలై 27) కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారు. పెనమలూరు నియోజకవర్గంలో ఆయన పలు అభివృద్ధి, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన అధికారిక షెడ్యూల్ విడుదలైంది.పర్యటన వివరాల ప్రకారం, సోమవారం ఉదయం 10:15 గంటలకు లోకేశ్ కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామానికి చేరుకుంటారు. అక్కడ నూతనంగా నిర్మించిన బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం అదే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శిస్తారు. ఈ కార్యక్రమాలు మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయి. మధ్యాహ్నం 1:00 గంట నుంచి 2:30 గంటల వరకు కంకిపాడులోని అయానా కన్వెన్షన్‌లో జరిగే కార్యక్రమంలో లోకేశ్ పాల్గొంటారు. పెనమలూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన ప్రసంగించనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు, టీడీపీ శ్రేణులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.

## విద్యార్థులపై ప్రాణాంతక దాడికి అనుమతిచ్చింది మీరు కాదా?:

అయితే, భద్రతా బలగాలు వారిపై విచక్షణారహితంగా బలప్రయోగం చేశాయని ఆరోపించారు. భాష్పవాయువుతో పాటు, ప్రమాదకరమైన పెల్లెట్ గన్లను కూడా వాడారని, ఈ దాడిలో వందలాది మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ముఖ్యంగా, మహిళా విద్యార్థినులను లక్ష్యంగా చేసుకుని, వారి సున్నితమైన భాగాలపై దాడి చేశారని తీవ్రంగా ఆరోపించారు. ఈ ఘటనలో 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచాబ్ కంటికి పెల్లెట్ తగలడంతో, అతను శాశ్వతంగా కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందని రాహుల్ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఉద్దేశించి ఆయన రెండు సూటి ప్రశ్నలు సంధించారు:

1. విద్యార్థులపై పెల్లెట్ గన్ల వంటి ప్రాణాంతక ఆయుధాలను ప్రయోగించడానికి హోం మంత్రిగా మీరు అనుమతి ఇచ్చారా? ఒకవేళ ఇవ్వకపోతే, ఆ అధికారం ఎవరిచ్చారు?
2. సాధారణ దుస్తుల్లో వచ్చి విద్యార్థులను లాఠీలతో కొట్టిన వ్యక్తులు ఎవరు? వారిని రంగంలోకి దించింది ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో దేశవ్యాప్తంగా విద్యార్థి ఆందోళనలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. జంతర్ మంతర్ ఘటనకు అమిత్ షానే ప్రత్యక్ష బాధ్యుడని రాహుల్ గాంధీ గతంలోనే ఆరోపించారు. తాజాగా లేఖ రాయడం ద్వారా ఈ అంశంపై ఒత్తిడిని మరింత పెంచారు. అయితే, రాహుల్ గాంధీ లేఖపై కేంద్ర హోం శాఖ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే అవసరమైన చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ వర్గాలు ఇదివరకే స్పష్టం చేశాయి.

## ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు.. జూరాలకు పోటెత్తిన వరద

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి జలకళ వచ్చింది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుండటంతో ఎట్టకేలకు కృష్ణా జలాలు తెలంగాణలోని జూరాల ప్రాజెక్టును తాకాయి. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లకు వరద పోటెత్తడంతో అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండగా, జూరాలకు ఆదివారం రాత్రికి 22,600 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. సోమవారం ఈ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం జూరాల జలాశయంలో నీటి నిల్వ 5.897 టీఎంసీలకు చేరింది. ఎగువ నుంచి ఇదే స్థాయిలో వరద కొనసాగితే, త్వరలోనే శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా ప్రవాహం మొదలయ్యే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# శ్రీకృష్ణుడిని సాక్షిగా యాదవుల సామూహిక ప్రమాణ స్వీకారం

### "జై యాదవ్... జై జై యాదవ్" నినాదాలతో మార్మోగిన అఖిల భారత యాదవ మహాసంఘం ఉమ్మడి కడప జిల్లా సమావేశం

**కడప, జూలై 26 (నంది పత్రిక ప్రతినిధి):** అఖిల భారత యాదవ మహాసంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లా యాదవుల సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి యాదవ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారు.సమావేశంలో యాదవ కులదైవం శ్రీకృష్ణ భగవానుడిని సాక్షిగా యాదవులందరూ చేతులు పైకెత్తి సామూహికంగా ప్రమాణ స్వీకారం చేశారు. యాదవ సమాజ ఐక్యత, అభివృద్ధి, హక్కుల పరిరక్షణ, సంఘ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సభా ప్రాంగణం "జై యాదవ్... జై జై యాదవ్" నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదవులంతా కుల ఐక్యతను చాటుతూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. యువత సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. యాదవుల హక్కుల సాధన, సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధే మహాసంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశానికి అఖిల భారత యాదవ మహాసంఘం జాతీయ అధ్యక్షులు బుసగాని లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరు పేరయ్య యాదవ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోడ్డు రమేష్ యాదవ్, స్టేట్ పొలిటికల్ సెక్రటరీ గగోరిపత్రి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాదేవి గంగయ్య యాదవ్, తిరుపతి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు వాసుదేవా యాదవ్, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదవ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు నవీన్ యాదవ్తో పాటు ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల యాదవ సంఘ నాయకులు, మహిళలు, యువకులు, సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం సంఘ బలోపేతానికి సంబంధించిన పలు తీర్మానాలను ఆమోదిస్తూ, రానున్న రోజుల్లో యాదవుల సంక్షేమం, ఐక్యత, హక్కుల సాధన కోసం సమిష్టిగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.



## కడప వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మధుసూదన్ మీడియా సమావేశం.



**వైఎస్ఆర్ జిల్లా నందిని ప్రతినిధి :జులై 26.** కడప వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో దీజీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మధుసూధన్ మీడియా సమావేశం.పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో వేగంగా పనులు చేపడుతోందని వెల్లడి.పోలవరం ద్వారా రాష్ట్ర రైతులకు సాగునీటి భరోసా కల్పించడమే కేంద్ర లక్ష్యమని వ్యాఖ్య.రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు 2024-25 బడ్జెట్‌లో రూ.3,605 కోట్లు కేటాయించామని తెలిపారు.హంద్రీ-నీవా, వెలుగోడు, గాలేరు-నగరి, తెలుగుగంగ, శ్రీశైలం ప్రాజెక్టులకు కేంద్రం ప్రాధాన్యత.రాయలసీమలో 200 టీఎంసీల నికర జలాలే రెండు పంటలకు కీలకమని జల్లి మధుసూధన్.రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వ్యాఖ్య.ఏపీ ఏరోస్పేస్, రక్షణ రంగాల అభివృద్ధికి రూ.23,000 కోట్ల ప్రణాళికలు అమల్లో ఉన్నాయని వెల్లడి.పుట్టపర్తిని ఏరోస్పేస్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే మూడో స్థానం దక్కిందని జల్లి మధుసూధన్ పేర్కొన్నారు.

# వెలుగోడులో వెలుగు చూసిన అటవీ అధికారుల లీలలు

### టేకు కలప స్మగ్లింగ్ వ్యవహారంలో ఇన్చార్జి రేంజర్‌తో సహా నలుగురిపై వేటు!

**వెలుగోడు జూలై 26 (నందిపత్రిక):** వేలికి తొడిగిన ఉంగరమే వేలును కోసేసినట్లుంది ఆత్మకూరు అటవీ డివిజన్ అధికారుల తీరు! అటవీ సంపదను కంటికి రెప్పలా కాపాడాల్సిన అధికారులే దొంగలతో చేతులు కలిపి విలువైన టేకు కలపను ప్రైవేటు టింబర్ డిపోకు తరలించిన అక్రమ భాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**ఘటన వివరాల్లోకి వెళ్తే...** నంద్యాల జిల్లా వెలుగోడు అటవీ రేంజ్ పరిధిలోని అప్పిరాజు కుంట సెక్షన్‌లో కొందరు స్మగ్లర్లు విలువైన టేకు చెట్లను నరికి రహస్యంగా దాచి ఉంచారు. ఈ విషయాన్ని పసిగట్టిన ఫారెస్ట్ అధికారులు ఆ కలపను స్వాధీనం చేసుకున్నారు. అయితే, స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ ఆస్తిని ప్రభుత్వ డిపోకు తరలించాల్సింది పోయి, కొందరు అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కయ్యారు. ఏకంగా ఫారెస్ట్ డిపోకు చెందిన ట్రాక్టర్‌లోనే ఆ టేకు కలపను వెలుగోడు మండలంలోని మోత్కూరు గ్రామంలో ఉన్న ఒక ప్రైవేటు టింబర్ డిపోకు తరలించి తమ హస్తలాఘవాన్ని ప్రదర్శించారు.



**రహస్య విచారణతో తేలిన దొంగతనం:** డిపోకు తరలించిన వ్యవహారం బయటకు పొక్కడంతో ఆత్మకూరు అటవీ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావ్ తక్షణమే స్పందించారు. ఒక ఫారెస్ట్ రేంజ్ అధికారితో ఈ ఘటనపై రహస్య ఎంక్వయిరీ చేయించారు. విచారణలో అధికారుల పాత్ర స్పష్టంగా రుజువు కావడంతో ఉన్నతాధికారులు కఠిన చర్యలు చేపట్టారు.

ఈ ఘటనకు సంబంధించి:

తాహిర్ (వెలుగోడు ఫారెస్ట్ ఇన్చార్జి రేంజర్)

మరో ముగ్గురు ఫారెస్ట్ సిబ్బంది

**మొత్తం నలుగురిపై ఉన్నతాధికారులు వేటు (సస్పెన్షన్) వేశారు.**

స్థానికుల ఆగ్రహం ఉన్నతాధికారుల నిఘాపై ప్రశ్నలు: కంటిముందే అటవీ సంపద దోపిడీకి గురవుతుంటే రక్షించాల్సిన వారే భక్షకులుగా మారడంపై స్థానికులు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు అటవీ డివిజన్‌లో వరుసగా ఫారెస్ట్ సిబ్బంది అక్రమాలు బయటపడుతున్నా, ఉన్నతాధికారుల పర్యవేక్షణ మరియు నిఘా లోపించిందనడానికి ఈ ఘటనే సజీవ నిదర్శనమని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించి అటవీ సంపదను కాపాడాలని కోరుతున్నారు.

## అఖిలభారత్ యాదవ్ మహా సంఘం. ఉమ్మడి కడప జిల్లా సమావేశం.



**నందిని ప్రతినిధి, జులై 26, కడప జిల్లా.** అఖిలభారత్ యాదవ్ మహా సంఘం ఉమ్మడి కడప జిల్లా సమావేశం విచ్చేయుచున్న అతిరథ మహారధులకు స్వాగతం సుస్వాగతం. బుర్రి రెడ్డయ్య యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా సమావేశం విచ్చేయుచున్న అతిరథ మహారధులకు స్వాగతం సుస్వాగతం అని మాట్లాడుతూ. బుర్రి రెడ్డయ్య, పాలకొండరాయ స్వామి దేవస్థాన చైర్మన్, 15వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్, నలుమూలల నుంచి వచ్చినటువంటి యాదవ్ సోదరీ సోదరీమణులకు పాలకమండలి సభ్యుల చేత ఈరోజు ప్రమాణ స్వీకారం చేయించారు. యాదవ్ లందరి చేత ప్రతి ఒక సభ్యుడు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. యాదవ్ సోదరులందరూ కూడా ఎటువంటి పక్షపాతం లేకుండా, యాదవులందరికీ న్యాయం చేస్తామని, భగవాన్ సాక్షిగా మేము ప్రమాణం చేస్తున్నాను, జై యాదవ్ జై మాధవ్ ప్రమాణం చేశారు.. జై మాధవ్, జై యాదవ్,

## డీఎస్సీ పరీక్షల అవినీతి పై నారా లోకేష్ తక్షణం రాజీనామా చేయాల్సిందే.

### బాబు వస్తే జాబులు వస్తాయన్నది డొల్ల అని కేంద్ర మంత్రి సహధానంతో వెల్లడైంది.

### వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సబ్బారెడ్డి ధృజం.

**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి జూలై 26** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారానికి భాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి దరేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లు నీతి,నిజాయితీ,నిబద్ధత ఉంటే డీఎస్సీ పరీక్షల నిర్వాహణలో జరిగిన అవినీతి,అక్రమాలకు భాధ్యత వహిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి నారా లోకేష్ రాజీనామాచేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజక వర్గ పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టులోని ఆయన స్వగృహంలో ఆదివారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో డీఎస్సీ నియామక ప్రక్రియలో అనేక అక్రమాలు,అవకతవకలు జరిగిన నేపథ్యంలో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని అయినా దానిని కనీసం పరిగణలోనికి తీసుకోకుండా లోకేష్ వ్యవహరించడం ఉన్నత విలువలకు పాతర వేయడమేనని ఆయన విశదీకరించారు. లోకేష్ తక్షణం రాజీనామా చేసి తన చిత్తశుద్ధిని, నైతిక విలువలను కాపాడు కోవాలని... అనంతరం డిఎస్సీ నియామకాల్లో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర విద్యామంత్రి దరేంద్ర ప్రధాన్ రాజీనామా ఎన్డీఏ కూటమి ప్రభుత్వా నైతిక విలువలకు అద్దం పడుతోశీదన్నారు. అదే కూటమి లో బాగస్వామిగా ఉన్న రాష్ట్ర విద్యా మంత్రి నారాలోకేష్ రాజీనామా చేసి నైతిక విలువలను పరిరక్షిస్తారా? పదవే ముఖ్యమని బావించి అంటిపెట్టు కుని ఉంటారో? చెప్పాలని, దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన వైఖరిని రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు వెల్లడించాలని ఆమన డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల ముందు, ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, కూటమి నేతలు నమ్మబలికారని, ఊదర గొట్టారని, పొగడ్తలతో ముంచెత్తారని కానీ.. నేడు రాజంపేట వైయస్సార్ సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిదున్ రెడ్డి ప్రశ్నకు సమాదానంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి చెప్పిన లిఖిత మూలక సమాధానంతో కూటమి ప్రభుత్వం రెండేళ్ళలో సూక్ష్మ,చిన్న, మధ్య తరహ పరిశ్రమలు 4,520 మూత పడ్డాయని,48, 777 మంది ఉద్యోగాలు కోల్పోయారని చెప్పడం చూస్తే "బాబువస్తే జాబు వస్తాయ్" అనేది డొల్ల అని, కేవలం నినాదం అని స్పష్టమైందన్నారు. దీనిపై తాము చదువుకునేరోజుల్లో ఉద్యగాల కోసం తాము వెయిట్ చేశామని, చంద్రబాబు సర్కార్ లో మీకోసం ఉద్యోగాలే వెయిట్ చేస్తున్నాయశీటూ చెక్క, చిడతల బజనలు చేసిన హోంమంత్రి అనిత,రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని రెడ్యం సవాల్ విసిరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్

### కార్గిల్ యుద్ధ వీరులకు సత్కారం ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న సీనియర్ సభ్యులు రవి ప్రకాష్

**నంద్యాల సిటీ బ్యూరో జులై 26 ( నంది పత్రిక )** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధ వీరులను సత్కరించి, అమరులైన వీర సైనికులకు నివాళులర్పించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన, కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ ల నిర్వహణలో, సీనియర్ లయన్స్ సభ్యులు జి. రవి ప్రకాష్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వీర సైనికులు శ్రీనివాసులు, మురళి లనుశాలువా, పూల మాల,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ 1999 లో కార్గిల్ ప్రాంతాన్ని ఆక్రమించిన పాకిస్తాన్ సైనికుల్ని తరిమికొట్టి భారత ఆధీనంలోకి తెచ్చుకున్న ఈ రోజును కార్గిల్ విజయ దినోత్సవం గా నిర్వహించి, అమరులైన వీర సైనికులకు నివాళులర్పించి వారి త్యాగాలను మననం చేసుకుంటామని అన్నారు. వారి స్ఫూర్తిగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ సరిహద్దులలో అహర్నిశలు దేశాన్ని కాపాడుతున్న వీర జవాన్ల త్యాగాలు గుర్తుంచుకుని ,దేశ సమగ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధ వీరులు శ్రీనివాసులు,మురళి మాట్లాడుతూ తాము కార్గిల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్నామని అయితే ఎందరో వీరుల ప్రాణ త్యాగం వల్లే కార్గిల్ ని మన ఆధీనంలోకి తెచ్చుకోగలిగామని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న రవి ప్రకాష్ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతి ఏటా కార్గిల్ విజయ దివస్ రోజున మాజీ సైనికులను ఆహ్వానించి సత్కరించడం ప్రశంసనీయం అన్నారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ తన పుట్టినరోజు పురస్కరించుకుని దివ్యాంగులకు ఒక నెల మందుల పంపిణీ కోసం ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ నిజాముద్దీన్, లయన్స్ జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పీ.వీ.సుధాకర రెడ్డి, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు,సీనియర్ లయన్స్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, బదిరి శెట్టి శ్రీకాంత్, రమణయ్య, చంద్రమోహన్,రోడ్డా సుంకయ్య,సాయి మనోజ్, రత్నకుమార్, అమిదల జనార్ధన్, చంద్రమోహన్, ఇమ్మడి రామకృష్ణుడు,తోట శ్రీనివాస్, సుహాస్ రాఘవ,రామయ్య పాల్గొన్నారు.




## నేడు సోమవారం నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

### కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు


**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా ప్రీజూం://వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.



# నాయకుల ఆధిపత్య పోరు.. ఖాజీపేట వైసీపీలో పెరుగుతున్న అసంతృప్తి

### వర్గ రాజకీయాల మధ్య నలిగిపోతున్న కార్యకర్తలు.. సమన్వయం లేక పార్టీ కార్యక్రమాలపై ప్రభావం?

**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి జూలై 26** ఖాజీపేట మండల వైసీపీలో అంతర్గత విభేదాలపై పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న సాధారణ కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసిన కార్యకర్తల కంటే వర్గ రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఒక వర్గానికి చెందిన నాయకులతో కార్యకర్తలు మాట్లాడితే మరో వర్గానికి చెందిన నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, దీంతో కార్యకర్తలు తీవ్ర అయోమయంలో పడుతున్నారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నా, సమావేశాలకు హాజరుకావాలన్నా ఎవరితో వెళ్లాలి, ఎవరితో మాట్లాడాలి అనే సందిగ్ధ పరిస్థితి ఏర్పడిందని కొందరు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. నాయకుల మధ్య ఉన్న విభేదాలకు కార్యకర్తలు బలికావడం సరికాదని వారు అభిప్రాయపడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను ఇప్పుడు పట్టించుకోవడం లేదనే భావన కూడా క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నట్లు చెబుతున్నారు. నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతో పార్టీ బలోపేతం కంటే వ్యక్తిగత వర్గాల బలోపేతానికే ప్రాధాన్యం పెరుగుతోందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. రానున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని నాయకులంతా వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి కార్యకర్తలకు భరోసా కల్పించాలని, అందరినీ సమానంగా గౌరవిస్తూ పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని పలువురు పార్టీ శ్రేణులు కోరుతున్నారు. పార్టీ అధిష్ఠానం కూడా ఈ పరిస్థితిపై దృష్టి సారించి సమన్వయం తీసుకురావాలని కార్యకర్తలు ఆశిస్తున్నారు.



నంది



# నంద్యాలలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి చెవి,ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల సదస్సు,కార్యశాల.






**నంద్యాల మధుమణి చెవి,ముక్కు,గొంతు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో,నంద్యాల, ఆంధ్రప్రదేశ్ చెవి ముక్కు గొంతు వైద్యుల సంఘం పర్యవేక్షణలో నిర్వహణ**

**శిక్షణ పొందిన ఆరు రాష్ట్రాల నుండి హాజరు అయిన 170 మంది చెవి, ముక్కు,గొంతు వైద్యులు**

**కార్య శాలలో శస్త్ర చికిత్సలు చేసిన చెన్నైకి చెందిన ప్రముఖ చెవి, ముక్కు, గొంతు వైద్యులు డాక్టర్ ఆహిలా స్వామీ, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మధుసూధన రావు, డాక్టర్ మణి దీప్.**

నంద్యాల సిటీ బ్యూరో జులై 26 ( నంది పత్రిక ) నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ ఈ.ఎన్.టి వైద్యుల సంఘం ఆధ్వర్యంలో,నంద్యాల మధుమణి నర్సింగ్ హోమ్ నిర్వహణలో స్థానిక మధు మణి చెవి,ముక్కు,గొంతు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శని,ఆది వారాలలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి చెవి,ముక్కు, గొంతు వైద్య వైజ్ఞానిక సదస్సు,శస్త్ర చికిత్సల ప్రత్యక్ష ప్రసార శిక్షణా కార్య శాల ( వర్క్ షాప్) నిర్వహించారు.

మధుమణి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ నాగమణి డాక్టర్ మణిదీప్ ల నిర్వహణలో ఎర్పాటు చేసిన ఈ రెండు రోజుల సదస్సు లో ఆంధ్రప్రదేశ్ ఈ ఎన్ టి వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్, ఆంధ్ర నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ వేణుగోపాలరెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ సింగరి ప్రభాకర్, అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వాహక చైర్మన్ డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఈ శస్త్ర చికిత్సల కార్యశాల మరియు సదస్సు నిర్వహిస్తున్నామని ఇది 16 వ సదస్సు అన్నారు.పలు రాష్ట్రాల నుండి చెవి ముక్కు గొంతు వైద్యులు నంద్యాలకు ఆధునిక శస్త్ర చికిత్సల శిక్షణ కోసం రావడం నంద్యాలకు గర్వకారణం అన్నారు.నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ ఈ రెండు రోజుల సదస్సులో ఆరు రాష్ట్రాల నుండి 170 మంది చెవి, ముక్కు, గొంతు వైద్యులు ప్రతినిధులుగా పాల్గొని మధు మణి సమావేశ భవనంలో స్క్రీన్ పైన, ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్లో జరుగుతున్న శస్త్ర చికిత్సల ప్రత్యక్ష ప్రసారం తిలకిస్తూ ఆపరేషన్ చేస్తున్న వైద్యునితో తమ సందేహాలు నివృత్తి చేసుకుని శిక్షణ పొందుతారని తెలిపారు.

డాక్టర్ అహిలా స్వామి,డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వైజ్ఞానిక సదస్సులు యువ వైద్యులకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి దోహదపడుతుందని అన్నారు.

ఆదివారం జరిగిన సదస్సు ముగింపు కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే యువ వైద్యులు నిరంతరం ఆధునిక విధానాలను నేర్చుకుని నైపుణ్యాలను పెంచు కోవలసిన అవసరం ఉందని అన్నారు.

డాక్టర్ సింగరి ప్రభాకర్ మాట్లాడుతూ వైద్య రంగంలో అనునిత్యం గణనీయమైన మార్పులు ప్రపంచవ్యాప్తంగా జరుగుతూ ఉంటాయని, వాటిని తెలుసుకోవడం కోసం వైద్యులు నిరంతర అధ్యయనం చేయడం చాలా అవసరం అన్నారు.

జాతీయస్థాయి ప్రముఖ చెవి ముక్కు గొంతు చికిత్స నిపుణులు డాక్టర్ అహిలా స్వామి, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి,డాక్టర్ మధుసూదన రావు, మధుమణి ఆసుపత్రి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు మణిదీప్ కలసి రెండు రోజులలో 20 శస్త్ర చికిత్సలు చేస్తూ యువ వైద్యులకు మెళకువలు వివరించారు. ఆపరేషన్లకు అవసరమైన క్లిష్టమైన అనస్తీసియా ప్రక్రియ ప్రముఖ వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మాధవి, డాక్టర్ వంశీ నిర్వహించారు.

డాక్టర్ అహిలా స్వామి, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి లను డాక్టర్ మధుసూదన రావు కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు.

సదస్సు ప్రారంభ, ముగింపు కార్యక్రమాలలో డాక్టర్ నాగమణి,సదస్సు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మణిదీప్, కోఆర్డినేటర్ డాక్టర్ రోహిత్, డాక్టర్ లోచన రెడ్డి,మధుమణి కుటుంబ సభ్యులు డాక్టర్ మధుప్రీతి,ప్రణీత్, సింధు,వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 170 మంది చెవి ముక్కు గొంతు వైద్యులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో కరెంటు మీటర్ చార్జీల భారం.. ఉచితంగా మీటర్లు ఇవ్వాలని లబ్ధిదారుల విజ్ఞప్తి



ఖాజీపేట, నంది పత్రిక ప్రతినిధి జూలై 26: జగనన్న కాలనీల లబ్ధిదారులు కరెంటు మీటర్ల ధరలు పెరగడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణానికే అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న తమపై ఇప్పుడు విద్యుత్ మీటర్ బిగించుకునేందుకు అధిక మొత్తంలో డబ్బు చెల్లించాల్సి రావడం మరింత భారంగా మారిందని వాపోతున్నారు. పేదల సంక్షేమం కోసం నిర్మించిన జగనన్న కాలనీల్లో నివసించే లబ్ధిదారులకు విద్యుత్ మీటర్లను పూర్తిగా ఉచితంగా అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మీటర్ చార్జీలను రద్దు చేసి, ఉచితంగా మీటర్లు బిగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పెరిగిన మీటర్ చార్జీల కారణంగా అనేక మంది లబ్ధిదారులు విద్యుత్ కనెక్షన్ తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తొలగించాలని వారు కోరుతున్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి: ఆత్మకూరు హెచ్ఎం దేవానంద్

### ఘనంగా తైక్వాండో విద్యార్థులకు బెల్ట్, సర్టిఫికెట్ల పంపిణీ.



వెలుగోడు జూలై 26 (నందిపత్రిక): విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, క్రీడల్లోనూ ప్రతిభ చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవానంద్ ఆకాంక్షించారు.ఆత్మకూరు పట్టణంలోని కెవికె స్టేడియంలో శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో, నంద్యాల జిల్లా తైక్వాండో సెక్రటరీ అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో తైక్వాండో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రత్యేక ‘బెల్ట్ టెస్ట్’ నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెల్టులు, ప్రశంసా పత్రాలను (సర్టిఫికెట్లు) ప్రధానోపాధ్యాయులు దేవానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఆత్మరక్షణకు తైక్వాండో ఎంతో ఉపయోగం:ఈ సందర్భంగా హెచ్ఎం దేవానంద్ మాట్లాడుతూ... నేటి సమాజంలో బాలబాలికలు తమ ఆత్మరక్షణ కోసం తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రతకు క్రీడలు దోహదపడతాయని తెలిపారు.

**క్రీడాకారులకు 3% రిజర్వేషన్:** ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉందని, విద్యార్థి దశ నుంచే ఆటల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్రీడలను, క్రీడాకారులను ఎల్లవేళలా ప్రోత్సహిస్తున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోనే 8 రకాల క్రీడలను అందిస్తున్న ఏకైక స్టేడియంగా ఆత్మకూరు కె వి కె స్టేడియం నిలవడం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇస్తున్న కోచ్‌లు ఖాజా హుస్సేన్, సామన్న కిరణ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ అబ్దుల్ మజీద్, ఆత్మకూరు తైక్వాండో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు నాయబ్ సయ్యద్ అసదుల్లా, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, అబ్దుల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## 30వ తేది శుక్రవారం ఛలో కలెక్టరేట్.

### జయ ప్రదం చేయండి-- సిఐటీయు -- బేతంచెర్ల.

### గోడ పత్రికలు విడుదల కార్యక్రమం.



బేతంచెర్ల జులై 26 ( నందిపత్రిక ). కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలను అమలు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఈనెల 30వ తేదీశుక్రవారం నాడు జరుగుతున్న చలో నంద్యాల కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై. ఎల్లయ్య,సిఐటీయు బేతంచెర్ల పట్టణ ఉపాధ్యక్షులు బి. రామాంజనేయులు పిలుపునిచ్చారు. బేతంచెర్ల పట్టణ సిఐటియు కార్యాలయము నందు సిఐటియు నాయకురాలు ఎస్.గుల్జార్బీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు గోడ పత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ, కార్మికుల పట్ల,కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరిని, ప్రతి ఒక్క కార్మికుడు వ్యతిరేకించాలనివారుకోరారు.సంఘటిత,అసంఘటిత కార్మిక రంగాల్లో పనులు చేస్తున్న కార్మికులందరికీ, షరతులు లేకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని అన్నారు. 71 షెడ్యూల్ ప్రకారం కార్మికులకు కనీస వేతనం26 వేల రూపాయలు అమలు చేయాలని, కార్మికులు పనిచేస్తున్న ప్రదేశాలలో భద్రత, మౌలిక సదుపాయాలు కల్పించాలని, కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. అంగన్వాడి ఆశా,మధ్యాహ్నం భోజనం, వెలుగు, 108, 104, ఆరోగ్యశ్రీ తదితర రంగాలలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ లో పనిచేయు కార్మికులందరికీ టైం స్కేల్ అమలు చేయాలని కోరారు. అంతే గాకుండా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోర్డు లను రద్దు చేయాలని కోరారు. ఈనెల 30వ తేదీ తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి కార్మికులందరూ సంఘటితమై,అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు గుల్జార్ బీ,సిఐటియు నాయకులుజి.వేణుగోపాల్, జె.శ్రీనివాసులు విష్ణు నారాయణ , వెంకట్ రాముడు, భాస్కర్, గోరంట్ల, టింగు, నాగరాజు, రూల్స్ మద్దిలేటి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా “కార్గిల్ విజయ్ దివస్“ వేడుకలు






నంద్యాల సిటీ బ్యూరో జులై 26 ( నంది పత్రిక ) శ్రీ రామకృష్ణ డిగ్రీ (స్వయంప్రతిపత్తి) కళాశాలలో ఆదివారం రోజున “కార్గిల్ విజయ్ దివస్“ వేడుకలను అత్యంత ఘనంగా, దేశభక్తిపూరిత వాతావరణంలో నిర్వహించారు.కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు విద్యార్థినులు సంప్రదాయ స్వాగత నృత్యంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రార్థనా గీతంతో సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి , ప్రిన్సిపల్ కే.వి.బి. సుబ్బయ్య గారు, ఎన్.సి.సి ఆఫీసర్లు లక్ష్మీ దుర్గ , శివరాజ్ , ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఇంతియాజ్ అహమ్మద్ పాల్గొన్నారు. ఎన్ .సి.సి.ఆఫీసర్ లక్ష్మీ దుర్గ ప్రసంగిస్తూ:లిలి “ప్రతి సంవత్సరం జూలై 26న మనం జరుపుకునే ‘కార్గిల్ విజయ్ దివస్‘ కేవలం ఒక తేదీ కాదు, అది భారత సైనికుల అపార ధైర్యానికి మరియు దేశభక్తికి ప్రతీక. 1999లో కార్గిల్ కొండల్లో పాకిస్తాన్ చొరబాటుదారులు కుట్రపన్ని ఆక్రమించిన సరిహద్దు ప్రాంతాలను భారత సైన్యం ‘ఆపరేషన్ విజయ్‘ ద్వారా తిప్పికొట్టి, తిరిగి మన భూభాగాన్ని సొంతం చేసుకుంది. ఈ సుదీర్ఘ పోరాటంలో వందలాది మంది వీర జవాన్లు మాతృభూమి రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు. పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ రోజును జరుపుకోవడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం యువతలో దేశభక్తి భావనను పెంపొందించడమే. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు మనం ఎల్లప్పుడూ మద్దతుగా నిలవాలి.“ఎన్ .సి.సి.ఆఫీసర్ శివరాజ్ మాట్లాడుతూ: “జమ్మూ కాశ్మీర్‌లోని కార్గిల్ ప్రాంతం సముద్ర మట్టానికి వేలాది అడుగుల ఎత్తులో, మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలతో అత్యంత శత్రుదుర్భేద్యమైన భూభాగం. అలాంటి కఠినమైన పరిస్థితుల్లో కూడా మన సైనికులు వెన్నుచూపక, శత్రువుల గుండెల్లో నిద్రపోయి విజయాన్ని సాధించారు. ఈ విజయం భారత సైనిక పటిష్టతను, వ్యూహాత్మక నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. సరిహద్దుల్లో సైనికులు అహోరాత్రులు అప్రమత్తంగా కాపలా కాయడం వల్లే మనం ఇక్కడ ప్రశాంతంగా జీవించగలుగుతున్నాం. ప్రతి విద్యార్థి ఎన్.సి.సి వంటి విభాగాలు అందించే క్రమశిక్షణను అలవర్చుకుని, సైనిక త్యాగాల విలువను గుర్తించాలి.“

**కళాశాల ప్రిన్సిపల్ కే.వి.బి. సుబ్బయ్య మాట్లాడుతూ:**

“కార్గిల్ విజయ్ దివస్ అనేది మన భారతీయ చరిత్రలో గర్వించదగ్గ మహా ఘట్టం. సరిహద్దుల్లో నిలబడి దేశాన్ని రక్షించే సైనికుడు ఎంత గొప్పవాడో, సమాజంలో బాధ్యతాయుతంగా మెలిగే ప్రతి పౌరుడు కూడా అంతే ముఖ్యం. విద్యార్థులారా, రేపటి భారత భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. కేవలం పుస్తకాల చదువుకే పరిమితం కాకుండా, నిజాయితీ, క్రమశిక్షణ, నైతిక విలువలు మరియు సేవాభావాన్ని పెంపొందించుకోవాలి. ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో, దైనందిన జీవితంలో దేశాభివృద్ధికి తోడ్పడేలా పనిచేయడమే మనం ఆ అమర జవాన్లకు ఇచ్చే నిజమైన నివాళి.“ కళాశాల ఛైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ:లి “కార్గిల్ యుద్ధ క్షేత్రంలో అత్యంత ప్రతికూల పరిస్థితులను అధిగమించి, శత్రువులపై పైచేయి సాధించి భారత త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ఎగురవేసిన మన సైనికుల సాహసం చిరస్మరణీయం. వారి అంకితభావం ప్రతి భారతీయుడికి నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ పవిత్ర దినాన అమర వీరులకు మనఃపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తూ, దేశ రక్షణ మరియు సమగ్రత కోసం పునరంకితమవుతామని ప్రతిజ్ఞ చేద్దాం అని తెలిపారు. సభను ఉద్దేశించి ఆయన మరింతగా మాట్లాడుతూ మన భారతదేశం సాంస్కృతికంగా ఎంతో గొప్పదని, హిందూ ధర్మంలో అత్యంత ప్రాచీనమైన వేదాలు మన జీవన విధానానికి మూలస్తంభాలని గుర్తుచేశారు. “శ్రు తులు“గా పిలువబడే నాలుగు వేదాల విశిష్టతను వివరిస్తూ: 1. లిఋగ్వేదం:లి దేవతల స్తోత్రాలు మరియు ప్రకృతి మహత్యాన్ని తెలియజేస్తుంది.

2. లియజుర్వేదం:లి యజ్ఞాలు, యాగాలు మరియు నైతిక ధర్మాల నిర్వహణను వివరిస్తుంది.

3. లిసామవేదం:లి గానం చేయబడే మంత్రాలు, సంగీతం మరియు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తుంది.

4. లిఅథర్వవేదం:లి ఆరోగ్యం, నిత్య జీవితంలో శాంతి మరియు ఆయుర్వేద సంబంధిత అంశాలను తెలియజేస్తుంది.

సైనిక శక్తి ఎంత కీలకమో, మన సాంస్కృతిక మరియు ధార్మిక మూలాలను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని ఆయన సందేశాన్ని ఇచ్చారు కార్యక్రమం ముగింపులో, తమ అద్భుతమైన స్వాగత నృత్యం మరియు సాంస్కృతిక ప్రదర్శనలతో సభను అలరించిన విద్యార్థినులను కళాశాల యాజమాన్యం జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం, సభలోని వారందరూ లేచి నిలబడి గౌరవపూర్వకంగా జాతీయగీతాన్ని ఆలపించడంతో ఈ “కార్గిల్ విజయ్ దివస్“ కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని అమర జవాన్లకు నివాళులర్పించారు.



## మధ్యాహ్న భోజన కార్మికులు జూలై 31 వ తారీఖున జరిగే కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి:: సిఐటియు




కర్నూలు కార్మిక కర్షక భవన్లో మిడ్ డే మీల్ వర్కర్ల స్కూల్ స్కావెంజర్ల సమావేశం ఉదయం 11 గంటలకు సుధాకరప్ప అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం గోపాల్ కే సుధాకరప్ప హాజరై మాట్లాడుతూ కార్మికులకు 15 సంవత్సరాలుగా గతంలో వైసిపి టిడిపి ప్రభుత్వాలు కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కానీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు నిత్యావసర వస్తువుల ధరలు గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేతనాలు పెంచడానికి చేతులు రావడంలేదని విమర్శించారు మధ్యాహ్న భోజన కార్మికులకు వంట బిల్లులు వారికి ఇస్తున్న వేతనం ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ఆలస్యం చేస్తున్నదని తెలిపారు పెరిగిన ధరలకు ప్రతి విద్యార్థికి ₹20 అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన కార్మికులందరూ 31వ తేదీ జరిగే ధర్నా లో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు

# సంపద పరిరక్షణపై అటవీశాఖ ఉక్కు పాదం





**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 26 :** నల్లమల అడవి ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై అటవీశాఖ ఉక్కు పాదం మోపే విధంగా చర్యలు చేపడుతూ ఉంది . ప్రత్యేకించి మూగ జీవాల విషయంలో వేటగాళ్లు ప్రవర్తిస్తున్న తీరుపై వారి పట్ల ప్రత్యేక నిఘా ఉంచి వారిని వేటాడే పనిలో పడుతూ ఉంది. వేటగాళ్లను వేటాడే పనితో పాటు, అటవీ ప్రాంతంలో నల్లమల అడవి సంపదను దోచుకొని సొమ్ము చేసుకునే వ్యక్తుల పట్ల కూడా ప్రత్యేక నిఘా సారించి వారి ఆగడాలకు కళ్లెం వేసే ప్రయత్నాలలో ఉంది. నంద్యాల టైగర్ ప్రాజెక్టుకు డిప్యూటీ డైరెక్టర్ గా కొద్ది కాలం క్రితమే పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ చైతన్య కుమార్ రెడ్డి అటవీ సిబ్బందిని అప్రమత్తం చేసి అటవీ సంపదను పరిరక్షించే పనిలో పడ్డారు. అటవీ సంపద పరిరక్షణ విషయంలో సిబ్బందికి పూర్తి హక్కులు కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. సంపద పరిరక్షణ విషయంలో ఎట్టి వారైనా సరే వదల వద్దంటూ ఆదేశాలు ఇస్తూనే, సిబ్బందికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. నెల రోజుల క్రితం మహానంది మండలంలో బుక్కాపురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అడవి పిల్లి, అడవి పందుల మాంసాన్ని విక్రయిస్తున్న కేసులో అరెస్టు చేసి వారిని రిమాండ్కు సాగనంపి జై లు ఊచలు పెట్టిస్తున్నారు. చలమ ప్రాంతంలో ఉడుములను వేటాడిన కేసులో నిందితులను అరెస్టు చేయించారు. పది రోజుల క్రితం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి సమీపంలో ఒక బో లేరో వాహనంలో లక్ష రూపాయలు విలువ చేసే నానా జాతికి చెందిన కలపను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి డ్రైవర్ను అరెస్టు చేశారు. పారిపోయిన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. తాజాగా రిజర్వుడు ఫారెస్ట్ ఏరియాలో తైలం ప్లాంటేషన్ నందు చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన సుబ్బారావు అనే వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుంటే అటవీశాఖ సిబ్బంది పట్టుకున్నారు. నిందితుడిని పట్టుకొని అతని వద్ద ఉన్న సంచిని పరిశీలిస్తే అందులో 3 ఉడుములు ఉన్నట్టుగా గుర్తించారు. వాటిలో ఒకటి చనిపోగా మిగతా రెండు ఉడుములను అటవీ ప్రాంతంలో వదిలివేశారు. చనిపోయిన ఉడుముకు పోస్టుమార్టం నిమిత్తమై అటవీ శాఖ కార్యాలయం వద్ద పశువైద్యాధికారి చేత పోస్టుమార్టం చేయించి అక్కడే దానం చేశారు ఈ కేసుకు ఉపయోగించిన ద్విచక్ర వాహనం ఏపీ 22 పి 12 52 నెంబర్ గల వాహనాన్ని జప్తు చేశారు ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్కు సాగనంపారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా , ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు కాశీం నాయక్,నాగరాజు, నాగేంద్రయ్య, ఎన్జీవో శ్రీధర్, హైటికస్,మొబైల్ పార్టీ రాజేష్ ఫక్రుద్దీన్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తో పాటు ప్రొటెక్షన్ వాచర్లు కిరణ్ ఉస్మాన్లు పాల్గొన్నారు.

**డిప్యూటీ డైరెక్టర్ రాకతో అటవీ శాఖ సిబ్బందిలో ఉత్సాహం** నంద్యాల టైగర్ ప్రాజెక్టుకు డిప్యూటీ డైరెక్టర్ గా చైతన్య కుమార్ రెడ్డి రావడంతో అటవీశాఖ సిబ్బందిలో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. విధి నిర్వహణలో నిక్కచ్చిగా నిజాయితీగా వ్యవహరించే డిప్యూటీ డైరెక్టర్ చైతన్య కుమార్ రెడ్డి కొద్దిరోజుల క్రితమే పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో నంద్యాల జిల్లాలో విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరించే ఉన్నతాధికారి కొద్ది కాలం క్రితం బదిలీ కావడంతో అటవీశాఖ అధికారులు కొంతకాలం పాటు నిరుత్సాహానికి గురయ్యారు. నిజాయితీపరుడైన ఓ ఉన్నతాధికారి బదిలీ కావడం అటవి వర్గాల్లో ఆందోళన కలిగించగా, సంపదను దోచుకునే వ్యక్తులకు ఆనందాన్ని కలిగించింది. ప్రస్తుతం డి డీ చైతన్యకుమార్ రెడ్డి రావడంతో, అటవీ శాఖ సిబ్బంది లో ఉత్సాహం మళ్లీ మొదలైంది. అటవీ సంపద పరిరక్షణ విషయంలో డిప్యూటీ డైరెక్టర్ సహకారంతో ఆదేశాలతో, విధి నిర్వహణకు కోరుకుంటున్నారు. అటవీ ప్రాంతంలో అక్రమంగా కలపను నరికి తరలించడం వన్యప్రాణులను వేటాడడం అటవీ భూములను సాగు చేయడం పూర్తిగా నిషేధం అంటూ అటవీశాఖ సిబ్బంది పేర్కొంటున్నారు. అనుమతి లేకుండా అటవీ ప్రాంతానికి వెళ్లడం కూడా నేరంగా పరిగణిస్తామని పేర్కొంటున్నారు. అక్రమంగా చెట్లను నరికితే 6 నెలల పాటు ఏడు శిక్ష జరిమాణాలు ఉంటాయని, 1972 వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద, వన్యప్రాణులను వేటాడితే మూడు నుండి ఏడు నెలలు జైలు శిక్షతో పాటు, జరిమాణాలు కూడా విధించడం జరుగుతుందని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.



# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా... విద్యార్థి ఉద్యమ చారిత్రక విజయం

**12 ఏళ్ల మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు గట్టి ఎదురు దెబ్బ**

**ఎన్టీఏను రద్దు చేసి, మెడికల్ ప్రవేశ పరీక్షల బాధ్యత రాష్ట్రాలకే అప్పగించాలి**

**నీట్ బాధిత విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి**

**2020 కమ్యూర్షుల్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని రద్దు చేయాలి**

**ఎడ్యుకేషన్ మాఫియాను ఉక్కు పాదంతో అణచి వేయాలి**

**27న బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద రాష్ట్ర వ్యాప్త నిరసనలకు సీపీఐ పిలుపు**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థి, యువజనుల ఐక్య పోరాటాలకు దక్కిన చారిత్రాత్మక విజయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ పరిణామం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అహంకారపూరిత, ప్రజా వ్యతిరేక విధానాలకు ఎదురుదెబ్బగాను, ప్రజాస్వామ్యంలో ప్రజల పోరాట శక్తికి నిదర్శనంగాను నిలిచిందని తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఈశ్వరయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. 12 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల దేశవ్యాప్తంగా పెరుగుతున్న అసంతృప్తికి ఈ పరిణామం స్పష్టమైననిదర్శనమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును సంక్షోభంలోకి నెట్టిన పరీక్షా విధానంలో జరిగిన అక్రమాలు, అవినీతి, నీట్ పేపర్ లీక్ వంటి ఘటనలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఈ పరిస్థితులకు కారణమని స్పష్టంచేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను వెంటనే రద్దు చేసి, మెడికల్ ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు దిల్లీతోపాటు బీజేపీ పాలిత ఇతర రాష్ట్రాల్లో ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, యువజనులపై నమోదు చేసిన అన్ని కేసులను ఎలాంటి షరతులు లేకుండా ఉప సంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఈ నెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసనలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలకు, ప్రజలకు ఆయనపిలుపునిచ్చారు. 2020 కమ్యూర్షుల్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని రద్దు చేయాలని,

**ఎడ్యుకేషన్ మాఫియాను ఉక్కు పాదంతో అణచి వేయాలని డిమాండ్ చేశారు.నీట్ పేపర్ లీక్**

కారణంగా తమ పిల్లలను కోల్పోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికీ కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనల్లో భాగంగా నీట్ పరీక్షా విధానంలో చోటుచేసుకున్న అవినీతి, పేపర్ లీక్ల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళులర్పించే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటమే లక్ష్యంగా ఈ ఈ నిరసనలు చేపట్టనున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా తమ హక్కుల కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు అనుసరిస్తున్న నిర్బంధ, అణచివేత ధోరణిని ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద జరిగిన ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు అమానుషంగా, కర్కశంగా వ్యవహరిస్తూ దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఆ ఘటనలకు బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షా వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అవినీతి, అక్రమాలను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, విద్యార్థుల విశ్వాసాన్ని పునరుద్ధరించే విధంగా పరీక్షా విధానంలో నిర్మాణాత్మక సంస్కరణలు అమలు చేయాలని ఆయన కోరారు. దేశ విద్యార్థులు, యువత ఐక్య పోరాటంతో సాధించిన ఈ చారిత్రాత్మక విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యా హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత విస్తృతం చేయాలని, ఈ నెల 27వ తేదీన బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసనలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మంత్రి నారా లోకేష్ ఆదోని పర్యటన విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు కార్యకర్తల సమావేశం స్థలాన్ని పరిశీలించిన జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** జూలై 29వ తేదీన విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదోని పర్యటనకు రానున్న సందర్భంగా నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం కోసం ఎంపిక చేసిన సభా స్థలాన్ని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆదోని టీడీపీ ఇన్‌చార్జ్ మీనాక్షి నాయుడు , జోనల్5 ఇన్‌చార్జ్ శ్రీనివాస రెడ్డి , కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యనారాయణ , ఉమాపతి నాయుడు తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా వేదిక ఏర్పాటు, కార్యకర్తలు కోసం కూర్చునే ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి సౌకర్యం, విద్యుత్, భద్రతా చర్యలు, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత బాధ్యులకు అవసరమైన సూచనలు చేశారు. మంత్రి నారా లోకేష్ పర్యటన ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా జరిగేలా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి, విద్యా రంగ బలోపేతం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ పర్యటన ఆదోని ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,టిడిపి టౌన్ అధ్యక్షుడు తిమ్మప్ప , మారుతి నాయుడు, సిద్దార్థ నాయుడు, పెద్ద రామంజి, వడ్డేమాన్ గోపాల్, అప్సర్ బాష, రంగన్న, వెంకటేష్ చౌదరి, రాఘవరెడ్డి, విజయ్, భాస్కర్ పాల్గొన్నారు.

## మెగా యూత్ ఫోర్స్ ఏపీ స్టేట్ కో-కన్వీనర్‌గా తోళ్ళ మంజునాథ్ నియామకం




**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలుకు చెందిన ఏపీ స్టేట్ వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్‌ను మెగా యూత్ ఫోర్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-కన్వీనర్‌గా నియమించారు. మెగాస్టార్ చిరంజీవి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవలో చూపుతున్న అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత, అలాగే మెగా అభిమానులను ఏకతాటిపై నడిపించే నాయకత్వ లక్షణాలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు సంస్థ అధ్యక్షురాలు సుస్మిత కొణిదెల తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మెగా అభిమానుల సమావేశంలో ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తోళ్ళ మంజునాథ్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సంస్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మెగాస్టార్ చిరంజీవి సేవా సిద్ధాంతాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# లీకులు పడినా పట్టించుకోరా!



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 26:** పైన ఉన్న ఫోటోను చూసి, ఇదేదో మడుగు అని మీరు అనుకుంటే పప్పులో కాలేసినట్లే! బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమీపంలో ఉన్న పైప్ లైన్లకు లీకులు ఏర్పడి ఇది ఓ చెరువుల మారింది. బండి ఆత్మకూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి ఎర్రగుంట్ల గ్రామానికి పైపులైన్ల ద్వారా నీరు సరఫరా అవుతూ ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దరిదాపుల్లో పైపులైన్లకు లీకులు పడ్డాయి. దాదాపు నాలుగు నెలల కాలం నుండి లీకులు పడినప్పటికీ పట్టించుకునే నాధులే కరువయ్యారు. నీరు అధికంగా నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ఈ ప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా ఈ ప్రాంతాన్ని సందర్శించి లీకులను మరమ్మతు చేయించి ప్రజా ఆరోగ్యానికి కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మన్ కి బాత్ కార్యక్రమంలో బీజేపీ నాయకులు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కర్నూలు నగరంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన ప్రతినెల చివరి ఆదివారం మన్ కి బాత్ ప్రోగ్రాం జూలై 136 వ ఎపిసోడ్ మన్ కి బాత్ కార్యక్రమం లో నరేంద్రమోడీ ప్రజలకు సందేశం ఇచ్చిన సందర్భంలో కార్గిల్ విజయ దినోత్సవం స్వదేశం కోసం ప్రాణాలను అర్పించిన అమర వీరులకు, భారత మాత గౌరవాన్ని, త్రివర్ణ పతాక ఔన్నత్యాన్ని నిలబెట్టిన కార్గిల్ యుద్ధ జవాన్లకు కోటి కోటి ప్రణామాలు ప్రియమైన ప్రజలారా, నేను ఇప్పుడు చెప్పబోయే వ్యక్తి గురించి వింటే మీరు ఎంతో గర్విస్తారు. శాస్త్ర, ఆవిష్కరణ రంగాల్లో చురుగ్గా పనిచేస్తూ, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటున్న ఒక ప్రముఖ వ్యక్తి అయినప్పటికీ తన మూలాలతో ఎంతో గాఢంగా అనుసంధానమై ఉన్నారు బిజెపి నాయకులు వేల్పుల గోపాల్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సురక్ష యోజన పతకం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రైతులకు ఫసల్ బీమా యోజన పంట ఇన్సూరెన్స్ గురించి తెలియజేసి ఫసల్ బీమా యోజన కట్టడం ద్వార రైతులకు అందించే ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకొవాలన్నారు నాయకులు నరేష్ కుమార్ శ్రీనివాసరెడ్డి పెంచలయ్య శివరావు తదితర నాయకులు పాల్గొన్నారు.



# బలిజ కాపుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

## రోపా సభ్యుల డిమాండ్

**కర్నూలు సిటీ నందిపత్రిక** రాయల అఫిషియల్స్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (రోపా ) కార్యవర్గ సమావేశం ఆదివారం కర్నూలు నగరంలోని సాయి వసంత్ కాంప్లెక్స్ నందు ఉన్న రోపా కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కీర్తిశేషులు ముద్రగడ పద్మనాభం కి రోపా సభ్యులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజీవీ కళా క్షేత్రం అధ్యక్షులు కళారత్న పత్తి ఓబులయ్య మాట్లాడుతూ కాపు, బలిజ జాతికి రిజర్వేషన్లు అమలు చేయాలని ఉద్యమం చేసిన గొప్ప నాయకులు అని కొనియాడారు. ఈ సమావేశంలో రోపా అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం ఉద్యమం ఫలితంగా 2014-2019 వరకు ప్రభుత్వం కాపు, బలిజ సామాజిక వర్గానికి కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేలాది మంది ఉపాధి కోసం ఋణాలు మంజూరు చేయడమే కాకుండా, విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా అనేక మంది కాపు, బలిజ సంఘీయుల పిల్లలను విదేశాల్లో చదివించారని గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత వచ్చిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కానీ, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం కాపు, బలిజ సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నారు అని, గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాపు, బలిజ రిజర్వేషన్లు అమలు చేయాలని జస్టిస్ మంజునాథ్ కమీషన్ ఏర్పాటు చేసి, రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేయించి కాపు, బలిజ సామాజిక వర్గానికి 5% రిజర్వేషన్ ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగింది. ఆ బిల్లును ప్రస్తుతం కేంద్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం తో ఆమోదింప చేసి కాపు, బలిజ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రోపా ప్రధాన



కార్యదర్శి కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాయల సీమ జిల్లాలలో బలిజ సామాజిక వర్గానికి చెందిన వారికి నామినేటెడ్ పదవులు కాని, చిన్న చిన్న కాంట్రాక్టు పనులు కానీ కూటమి ప్రభుత్వం లో ఇవ్వలేదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలిజ సామాజిక వర్గానికి జనాభా ప్రకారం తగిన ప్రాధాన్యత ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రోపా కోశాధికారి అంచ పెద్ద స్వామి మాట్లాడుతూ రోపా ఆధ్వర్యంలో, గుంటూరు శ్రీ తులసి సీడ్స్ అధినేత రామ చంద్ర ప్రభు మేజర్ సహకారం తో, కర్నూలు జిల్లా బలిజ సంఘీయులు ఇస్తున్న విరాళాలతో గత 18 సంవత్సరాల నుండి బలిజ పేద మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ పంపిణీ చేస్తున్నామని ఈ విద్యా సంవత్సరం కూడా బలిజ మెరిట్ పేద విద్యార్థులు స్కాలర్షిప్ అప్లికేషన్ ఫారాలు అసెంబ్లీ నియోజకవర్గం వారిగా రోపా కార్యవర్గ సభ్యులనుండి తీసుకుని ఆగష్టు 15వ తేదీలోగా రెన్యూవల్ కోసం, ఆగస్టు 30వ తేదీలోగా నూతన దరఖాస్తులు పూర్తి చేసి ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రోపా సభ్యులు మలిశెట్టి దివాకర్ రావు, కామిని వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీకాంత్, గౌతమ్ కృష్ణ, లక్ష్మి నారాయణ, వీరేష్, మురళి మోహన్, తోట జనార్ధన్, ఆదిశేషయ్య, మధు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు గుర్తింపు కార్డులు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి




## రాష్ట్రంలో సాంస్కృతిక విధానాన్ని అమలు చేయాలి
## ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య డిమాండ్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రజా సమస్యలపై నిత్యం ప్రజలను చైతన్యవంతం చేస్తూ కళ కోసం కళ కాదు కళ ప్రజల కోసం అని నినదించే ప్రజా కళాకారులందరికీ గుర్తింపు కార్డులు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం కర్నూలు నగరం సిపిఐ కార్యాలయం సి ఆర్ భవన్ లో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా విస్తృత స్థాయి సమావేశం వెంకటరాముడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరించడం అత్యంత బాధాకరంగా ఉందన్నారు అందులో భాగంగానే నీట్ పేపర్ లీకేజీ వల్ల దేశంలో ఉన్న విద్యార్థి యువకులంతా ఒక్కటై ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టిన తర్వాత కేంద్ర విద్యా శాఖ మంత్రి దిగువచ్చి రాజీనామా చేయడం దేశంలో ప్రజా ఉద్యమాలకు ప్రాధాన్యత పెరుగుతుందని స్పష్టం చేశారు ఈ ఉద్యమం ప్రజలకు పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే సందేశాన్ని అందించింది అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారని కలలు సాహిత్యం పై దాడులు చేస్తూ ప్రశ్నించే వారిపై ఉప చట్టం మోపుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న బిజెపి ప్రభుత్వానికి బిజెపి పార్టీ పోరాటం ఒక గుణపాఠం అని అన్నారు డబల్ ఇంజన్ సర్కార్ అని చెబుతున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కళాకారులకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టకపోవడం దారుణం అన్నారు అందుకోసమే ప్రభుత్వానికి కళాకారుల పట్ల సాంస్కృతిక విధానం పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఇళ్ల స్థలాల కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ఇన్చార్జి కె జగన్నాథం , సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశం చాలా భయానిక వాతావరణంలో ఉందని ప్రజలు కూడా ఇటు తేల్చుకోలేని స్థితిలో ఉన్నారని భయం లో ఉన్న ప్రజలకు ప్రజానాట్యమండలి పాట భరోసాగా నిలిచి వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండల కళాకారులపై ఉందని ఆ దిశగానే నూతన కళారూపాలను తయారు చేసుకొని ప్రజల వద్దకు వెళ్లాలని సూచించారు సిపిఐ పార్టీ ఆగస్టు 6 నుండి 15 వరకు జరుగుతున్న ప్రజా సమస్యలపై పాదయాత్రలో పాల్గొని ప్రజా సమస్యలను వివరిస్తూ పాటలు కళారూపాలు ప్రదర్శించాలని వారు అభిప్రాయపడ్డారు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రజా సమస్యల కన్నా ప్రధానంగా కార్పొరేట్ సమస్యలే ఎక్కువగా పట్టించుకోని వారికి అండగా ఉంటున్నారని ఇది రాష్ట్రానికి చాలా దౌర్భాగ్యమైన విషయం అని అన్నారు ఢిల్లీ జంతర్ మంతర్ లో 38 రోజులు విద్యార్థి యువకులు పోరాటం చేస్తుంటే రాష్ట్రంలో ఉన్న చంద్రబాబునాయుడు గానీ ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి గారి కనీసం ప్రశ్నించకపోవడం దారుణం అన్నారు విద్యార్థి యువకులదే నేడు ప్రశ్నిస్తున్నారని ఇది ప్రతి మనిషికి అవసరమని ప్రజాస్వామ్యాన్ని రాష్ట్రంలో కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు మతాల పేరుతో ప్రజలను విడదీయడం మంచిది కాదని హెచ్చరించారు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వందలాది మంది కళాకారులకు డప్పు పాటలు కోలాటం నృత్యం లాంటి అనేక రూపాలలో శిక్షణ ఇప్పిస్తూ ముందుకు పోతున్నామని ఈ జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో కళాకారులను రానున్న జిల్లా మహాసభల లోపు పూర్తి చేస్తామని అన్నారు కర్నూల్ జిల్లా మహాసభలు సెప్టెంబర్ లో నిర్వహించుకుంటామని ఆయన ప్రకటించారు ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు మహేష్ శ్రీనివాస్ స్వామి డాన్స్ మాస్టర్ చిరంజీవి కోలాటం టీం లీడర్ సీనియర్ కళాకారులు మాణిక్యం శీను శివ డప్పు బద్రి వరలక్ష్మి జ్యోతిబాయ్ తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ సన్మాన కార్యక్రమం



**పోరుమామిళ్ల, జులై 26(నంది పత్రిక ):**37 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తి లో సేవలందించి 30-06- 2026న పదవీ విరమణ చేసిన శ్రీ సనమల చెన్నయ్య గారి సన్మాన కార్యక్రమం చిత్ర గ్రాండ్ ఫోర్ట్ లో పోరుమామిళ్ల మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఏ.కొండిశెట్టి గారి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గారు మాట్లాడుతూ చెన్నయ్య గారు ఎక్కడ పని చేసిన సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు సులభమైన రీతిలో బోధిస్తూ తన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులు జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి అని కొని యాడడం జరిగినది. జడ్పిటిసి సభ్యులు శ్రీ ముత్యాల ప్రసాద్ గారు మాట్లాడుతూ చెన్నయ్య సార్ గారు తను పని చేసిన గ్రామాల్లోని ప్రజలతో మమేకమై పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల తల్లిదండ్రులతో మంచి సత్సంబంధాలు ఉండి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. సారు పదవీ విరమణ చెందిన కూడా ఎప్పటిలాగా ప్రతిరోజు పాఠశాలకు వెళ్తూ విద్యను అందించడం చాలా గొప్ప విషయమని, ఇలాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు, ఏపీటీఎఫ్,యు టి ఎఫ్ నాయకులు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పాల్గొని సార్ గారి సేవ లను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరిముల్లా సివి రమణ, వాకా చంద్రశేఖర్,మండల రెవెన్యూ ఆఫీసర్ గాజులపల్లి రవి గారు పి.రమణారెడ్డి కె. పుల్లయ్య ,ఒ.చంద్రహాస రెడ్డి,సుబ్రమణ్యం,బి.బాలరాజు, కె. చెన్నయ్య, అబ్దుల్ సత్తార్, జి. శ్రీనివాసులు, క్రిష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి,కె ప్రసాద్,అబ్దుల్ హుస్సేన్,బాష,ప్రవీణ్,రామమోహన్ రెడ్డి,గురుప్రసాద్,బాగ్యలక్ష్మి,అరుణ, సుహాసిని పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**నంద్యాల ప్రతినిధి. జూలై 26. (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని భరతమాత టెంపుల్ వద్ద ఉన్న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు నగర అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని టేక్కే భరతమాత టెంపుల్ వద్ద ఉన్న విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో నంద్యాల పట్టణంలోని ప్రమోద్ గ్యాస్ట్రో రివర్ సెంటర్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ ఎస్ వి ప్రమోద్ రెడ్డి,డాక్టర్ శ్రీవాణి రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది పైగా వైద్య సేవలు వినియోగించుకున్నారు. వీరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ ,శేష సాయి, డాక్టర్ లలిత కిషోర్ కుమార్, నాగిరెడ్డి, గురువయ్య ,శివారెడ్డి ,శివశంకర్, సముద్రాల మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.




# రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన బేతంచెర్ల సీఐ వెంకటేశ్వరావు



**బేతంచెర్ల జూలై 26 నంది పత్రిక )** బేతంచెర్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో బేతంచెర్ల మండలం లో గల రౌడీషీటర్లకు సీఐ వెంకటేశ్వరావుఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రౌడీషీటర్లు ఇకపై సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని, ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. ఎవరైనా నేరాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్ట పరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచుతారని తెలిపారు.ఎన్నికల సమయంలో అల్లర్లు, గొడవలు సృష్టించడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని,చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకుల నిరసన



**బేతంచెర్ల జూలై 26 (నందిపత్రిక )**బేతంచెర్ల పట్టణంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతోఆదివారం నాడు నిరసన తెలిపారు.ప్రభుత్వ పాలిటెక్నికల్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు కిరణ్ నాయక్ మాట్లాడుతూ సిఎస్ నిబంధనల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఏడేళ్లయినా ఆ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 10 ప్రకారం బకాయి పిఆర్సీలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# శ్రీ గంగమ్మ అమ్మవారికి చేరే సారె సమర్పణ.



**బేతంచెర్ల జులై 26 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం సీతారామాపురం గ్రామంలో బాలాజీ సేవా ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు, సీతారామాపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ గంగమ్మ అమ్మవారికి, భక్తి శ్రద్ధలతో, మేళ తాళలతో,డప్పు కళాకారుల డప్పులతో,గ్రామ మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో కదలివచ్చి చేరే సారె కార్యక్రమం నిర్వహించారు.పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ధనుంజయ రెడ్డి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఉద్యమ నేతకు ఘన నివాళి

## నివాళులర్పించిన కర్నూలు నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు, ఆంధ్రప్రదేశ్‌లో చేనేత ఉద్యమానికి ప్రధాన నాయకుడైన కీ.శే. ప్రగడ కోటయ్య జయంతిని పురస్కరించుకొని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పూలమాల వేసి నివాళులర్పించారు. చేనేత కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ప్రగడ కోటయ్య చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. చేనేత రంగ అభ్యున్నతికి ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జునైద్, ఆర్వో క్రిస్టోఫర్, ఆర్‌లు జి.ఎం. శ్రీకాంత్, సినియర్ అసిస్టెంట్ నూర్ ఆహ్మద్, ఉద్యోగులు పాల్గొని ప్రగడ కోటయ్యకి నివాళులర్పించారు.

# 427,428,429,430 సర్వే నంబర్లలో సర్వే చేసి రాళ్లు పాతాలి

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీసాల సుమలత



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూల్ జిల్లా కర్నూల్ రూరల్ మండలం దీన్నేదేవరపాడు గ్రామ పరిధిలోని 427 428 429 430 గల సర్వే నంబర్లలో 900 మందికి పైగా ఇంటి పట్టాల ఇచ్చారని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. శనివారం రోజు కర్నూలు రూరల్ మండలం దీన్నేదేవరపాడు గ్రామస్తులతో కలిసి స్థలాల సమస్యపై మహిళా జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడారు. అనేకమార్లు సర్వే చేసి రాళ్లు పాతాలని దీన్నే దేవరపాడు గ్రామస్తులు అధికారులను మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇచ్చిన పట్టాలకు అనుగుణంగా సర్వే చేసి నంబర్ రాళ్లు పాతకపోతే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాంతి నాయుడు ఆదేశాల మేరకు దశలవారీగా ఆందోళనలు చేస్తామని మీసాల సుమలత హెచ్చరించారు.

# మల్టీపర్పస్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ పంటలకు ఇన్సూరెన్స్ చేయడం లేదు.

## ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలకు ఈ క్రాప్ చేయటం లేదు.
## జిల్లా ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి
## లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించిన రైతులు.





**నంది పత్రిక ఆత్మకూరు..** వ్యవసాయ రంగంలో మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వ్యవసాయ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తారు.పంటల సాగు, ప్రభుత్వ పథకాలు మరియు మార్కెటింగ్ సమాచారాన్ని గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తారు. అందుకు భిన్నంగా నంద్యాల జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో రైతులు వేసిన పంటకు ఈక్రాప్ బుకింగ్ చేయలేదని రైతులు వాపోయారు. గత సంవత్సరం నుండి రైతులు వేసిన పంటలకు ఈక్రాప్ బుకింగ్ చేయలేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ఎల్నిలో ప్రభావం వల్ల ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురవక అడపదడప కురిసిన వర్షాలకు కొద్ది గొప్ప రైతుల పంటలు వేసుకున్నారు. జిల్లా కలెక్టర్ నుండి ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఎంపిఈఓ పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రాప్ బుకింగ్ చేయడం లేదని మండిపడ్డారు. ఈ క్రాప్ బుకింగ్ చేయడం వల్ల ప్రభుత్వం నుండి వచ్చే అతివృష్టి అనావృష్టి ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపరిహారం వస్తుందని అయితే గ్రామంలో ఉన్న బహుళ విస్తరణ అధికారి అవి ఏవి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. గత సంవత్సరం కూడా ఈ క్రాప్ బుకింగ్ చేయలేదని ఇన్సూరెన్స్ చేయలేదని తెలియజేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలకు ఈక్రాప్ బుకింగ్ ఇన్సూరెన్స్ చేయాలని రైతులు అధికారి దగ్గరికి వెళితే మేము ధర్నాలో ఉన్నాము అని కుంటి సాకులు చెప్పుతూ దాటేస్తున్నారని రైతులు పేర్కొన్నారు. రైతులు నష్టపోకుండా వెంటనే జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులు ఇన్సూరెన్స్ ఈక్రాప్ బుకింగ్ ఎంపీఈవోలు చేయటం లేదని మండల వ్యవసాయ అధికారి ని చరవాణి ద్వారా జర్నలిస్టు అడిగి తెలుసుకోవాలని ఫోన్ చేయగా ఫోన్ కు స్పందించడం లేదని పేర్కొన్నారు. గ్రామ బహుళ విస్తరణ అధికారి నిర్లక్ష్య వైఖరి వల్ల పేద మధ్యతరగతి చిన్న సన్నకారు రైతులు ఈ క్రాప్ బుకింగ్ ఇన్సూరెన్స్ చేసుకోక సబ్సిడీలో ఎరువులు అందక అన్ని రకాలుగా నష్టపోతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే జిల్లా ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలుపుతామని రైతులు హెచ్చరించారు.

# వర్షంకోసం ప్రత్యేక ప్రార్థనలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** ఖరీఫ్ సీజన్ మొదలై రెండు నెలలు పూర్తి కావస్తుంది. ఇంతవరకు వర్షం కురువలేదు. వేసిన మొక్కజొన్న, మిరప, మినుము, ఇతర పంటలు వాడిపోతున్నాయి. దీంతో మండలంలోని జి.వీరాపురం గ్రామంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రోజంతా ఉపవాసం ఉండీ వర్షం కురిపించాలని యేసుక్రీస్తుకు కన్నీటీ ప్రార్థనలు చేశారు. వర్షాలు లేక పంటలు వాడిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అసలు విత్తనాలు వేయలేదని వర్షం కురిస్తే తమ బ్రతుకులు మారతాయని వర్షం కురిపించాలని భక్తితో ప్రార్థనలు చేశారు.

# నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

**-కరువు సహాయక చర్యలు చేపట్టాలి.**

**-పంటలు ఎండిపోయి నష్టపోతున్న రైతులను ఆదుకోవాలి**

**-పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి**

**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్.**



**నంద్యాల ప్రతినిధి. జూలై 26 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా వ్యాప్తంగా సరైన వర్షం కురువక ఖరీఫ్ లో వేసిన మొక్కజొన్న, మినుము, సోయాబీన్ పంటలు ఎండిపోయి, రైతులు పంటలను దున్నేస్తున్న పరిస్థితి నెలకొన్నందువల్ల ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని జిల్లా వ్యాప్తంగా పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి వారికి నష్టపరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం ఉచితంగాఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ .రాజశేఖర్, జిల్లా కార్యదర్శి టి .రామ చంద్రుడు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో ఇప్పటికే వేయాల్సిన ఖరీఫ్ పంటలు తీవ్ర వర్షాభావం వల్ల తక్కువగా సాగయ్యాయి. సాగయిన పంటలు కూడా పూర్తిగాఎండిపోతున్నందువల్ల రైతన్న వాటిని దున్నివేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే ఆత్మకూరు, కొత్తపల్లె, పాములపాడు, జూపాడు బంగ్లా, గడివేముల, నందికొట్కూరు, బేతంచర్ల, ఆళ్లగడ్డ మొదలగు మండలాలలో ఖరీఫ్ పంటల సాగుకు ఒక్కొక్క ఎకరా పైన 20వేల రూపాయలు పైబడి పెట్టుబడి పెట్టిన తర్వాత వర్షం లేక పంటలు ఎండిపోవడం జరుగుతున్నది. అందువల్ల జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు.జిల్లాలో వ్యవసాయ అధికారులు మాత్రం రైతులే పంటల బీమా ప్రీమియం కట్టండి. ప్రభుత్వం ద్వారా పంటల బీమా సహాయం అందుతుందని ప్రచారం చేస్తున్నారు. పకృతి వైపరీత్యాలకు తోడు, ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల గత సంవత్సరం పంటలు అమ్ముకోవడానికి మద్దతు ధరలు అమలు జరగక, అదిక వర్షాల వల్ల పంట నష్టం జరిగి తీవ్రమైన అప్పులతో ఇబ్బంది పడుతున్న జిల్లా రైతాంగం మరొక్కసారి కరువు బారిన పడి,పెట్టిన పెట్టుబడి కూడా రాకుండానే నష్టపోతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ,కరువు సహాయక చర్యలు చేపట్టే , రైతులను ఆదుకోవాలని, అలాగే ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి అవసరమైన విత్తనాలను, ఎరువులను ప్రభుత్వము ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రైతులకు ఉన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పంటల బీమా ప్రీమియం డబ్బులను రైతుల ద్వారా కాకుండా ప్రభుత్వమే జిల్లాలోని మొత్తం రైతులకు చెల్లించి, పంటల బీమా ద్వారా నష్టపరిహారం చెల్లించి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## “బ్రెయిన్ స్ట్రోక్‌తో కోమాలో ఉన్న బాలికకు అండగా రూ.7 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఫిరోజ్“





**నంద్యాల సిటీ బ్యూరో జులై 26 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీకు చెందిన దివంగత కోడూరు నాగరాజు గారి కుమార్తె కోడూరు నాగ హారిక (11) గత రెండు సంవత్సరాలుగా బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా కోమాలో ఉండి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తీవ్ర ఆరోగ్య వారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కుటుంబ పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారడంతో వైద్య ఖర్చులు భారంగా మారాయి.నాగ హారిక కుటుంబం పరిస్థితిని తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంత్రి గారి కృషి ఫలితంగా ₹6,99,321 (దాదాపు రూ.7 లక్షలు) మంజూరయ్యాయి.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ బాధిత కుటుంబాన్ని స్వయంగా ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, 7 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తమ కష్టకాలంలో అండగా నిలిచి విలువైన వైద్య సహాయం అందించేందుకు ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి ఫరూక్ ,తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా న్యాయం జరిగేలా కృషి కొనసాగుతుందని నాగ హారిక పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారికీ తమ వంతు సహాయం తప్పక అందిస్తామని సందర్భంగా ఫిరోజ్ గారు పేర్కొన్నారు.

## కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

**-38వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్ తాటికొండ బుగ్గ రాముడు**



**నంద్యాల ప్రతినిధి. జూలై 26 . (నంది పత్రిక ):**నంద్యాలలో ఘనంగా నాటక ప్రదర్శన.. టిడిపి నాయకుడు బుగ్గ రాముడికి సన్మానంకళలకు పురిటిగడ్డ నంద్యాల: తాటికొండ బుగ్గ రాముడునంద్యాల (వార్త బాల్): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న రీడింగ్ విక్టోరియా రూమ్ నందు ‘శ్రీ వెంకటేశ్వర నాటక మండలి’ ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 38వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన నాటక రంగాన్ని బ్రతికించుకుంటున్న కళాకారుల సేవలను కొనియాడారు. అనంతరం కళాకారులకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బుగ్గ రాముడు చూపిన ఉదారతకు కృతజ్ఞతగా నాటక మండలి సభ్యులు, కళాకారులు ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాటక కళాకారులు చెన్నంపల్లి సూరి, శివరామిరెడ్డి, మధుతో పాటు పలువురు కళాకారులు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటి స్వామి దేవస్థానం పరిధిలో ఆగస్టు 15 న జంతు పూజ చేయ రాదు.

### మనవితో ఉపకమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు.

**బేతంచెర్ల జులై 26 ( నంది పత్రిక ).**నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో గల శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంనకు వచ్చు భక్తులకు ఉప కమీషనర్ & శ్రీ మద్దులేటి స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు ఒక ముఖ్య విజ్ఞప్తి చేశారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పరిధిలో, 15 ఆగస్టు (స్వాతంత్ర్య దినోత్సవం) సందర్భంగా, దేవాలయంలో నిర్వహించే జంతు పూజ (జంతు సంబంధిత ఆచారాలు) నిర్వహించ బడవని దేవస్థానం తరపున ఆయన తెలియజేశారు.అందువల్ల, భక్తులందరూ ఈ నిర్ణయానికి సహకరించి, దేవస్థానంలో శాంతి యుతంగా,భక్తి శ్రద్ధలతో జరిగే పూజా కార్యక్రమాలలో పాల్గొని, శ్రీ స్వామి అమ్మ వార్ల కృప, అనుగ్రహాన్ని పొంద వలసిందిగా ప్రకటన ద్వారా భక్తులకు,ప్రజలకు మనవితో ఆదివారం నాడు తెలియ జేశారు.



## తహసీల్దార్ కార్యాలయం పోవు రహదారి గుంతల మయం

**పని ముగించుకుని గుంతను వదిలేసిన వైనం.**

**గుంతతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలు.**



**బేతంచెర్ల జూలై 26 (నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం తహశీల్దార్ కార్యాలయంనకు పోవు రోడ్ వద్ద నాలుగు రోడ్లు కలిసే ప్రధాన కూడలిలో పగిలిన పైప్‌లైన్‌కు అధికారులు మరమ్మతులు చేసినా, తవ్విన గుంతను మాత్రం 20 రోజులుగా పూడ్చకుండా వదిలేశారు.దీని వల్ల వాహనదారులకు గురి అవుతున్నారు.ఈ కూడలి రోడ్ నుండి రోజూ తహసీల్దార్ కార్యాలయము తోపాటు ,ముందున్న కాలనీకి కూడా వచ్చే ప్రజలు, రైతులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. గుంత కారణంగా ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం వస్తే గుంతలో నీరు నిలిచి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుంతను పూడ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని వాహనదారులు కాలనీల నివాసితులు కోరుతున్నారు.

# ‘మన్ కీ బాత్‘లో నంద్యాల జల సంరక్షణ కార్యక్రమాలకు ప్రధానమంత్రి ప్రశంసలు

**‘క్యాచ్ ది రైన్‘ అమలులో దేశానికి ఆదర్శంగా నిలిచిన నంద్యాల జిల్లా**

**జిల్లా బృందం సమిష్టి కృషికి దక్కిన జాతీయ గుర్తింపు - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జూలై 26(నంది పత్రిక):–** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆదివారం ప్రసారమైన ‘మన్ కీ బాత్‘ కార్యక్రమంలో ‘క్యాచ్ ది రైన్‘ ప్రచారం కింద నంద్యాల జిల్లా చేపట్టిన జల సంరక్షణ కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ప్రశంసించడం జిల్లా యంత్రాంగానికి గర్వకారణమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ప్రధానమంత్రి పేర్కొన్నట్లుగా, జిల్లాలో అన్ని గ్రామపంచాయతీల భాగస్వామ్యంతో సంప్రదాయ చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ కాలువల పూడికతీత, జల సంరక్షణ నిర్మాణాల బలోపేతం, వర్షపు నీటి సంరక్షణ చర్యలను శాస్త్రీయ ప్రణాళికతో విజయవంతంగా అమలు చేయడం ద్వారా నంద్యాల జిల్లా దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. జిల్లాలో 2,103 జల సంరక్షణ పనులను వంద శాతం గ్రౌండింగ్ చేసి, 2,691 కిలోమీటర్ల ఫీడర్ కాలువలను పునరుద్ధరించడం, 251 చెరువుల అభివృద్ధి పనులు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 22,221 ఫార్మ్‌పాండ్లు, 2,221 చెక్‌డ్యామ్‌లు, 202 పర్కొలేషన్ ట్యాంకులను బలోపేతం చేయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం, భూగర్భ జలాల పునరుత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. ఈ చర్యల ఫలితంగా వ్యవసాయం, తాగునీటి భద్రత, గ్రామీణ జీవనోపాధికి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి ప్రశంసలు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రజల సమిష్టి కృషికి దక్కిన జాతీయ గుర్తింపని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి జిల్లా ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



## ఆర్ఎస్.రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూసివేత.

**ఇబ్బందులు పడుతున్న 7 గ్రామాల ప్రజలు.**

**ఆదివారం సేవలు లేకపోవడంతో ఆవేదనలో పేషంట్లు.**




**బేతంచెర్ల జూలై 26 (నందిపత్రిక.)** బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్. రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆదివారం రోజున మూసి వేయడంతో, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొను చున్నారు. ఆర్ఎస్.రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆర్ఎస్.రంగాపురం, అంబాపురం,గూటుపల్లె,నాగమల్లకుంట, రహిమాపురం, ఆర్.బుక్కా పురం,ఆర్.కొత్తపల్లె తదితర గ్రామాలున్నాయి. ఈ గ్రామాల ప్రజలు నిత్యం వైద్యం కోసం రంగాపురం ఆసుపత్రికి వస్తుంటారు. అయితే ఆదివారం సెలవు కారణంగా, ఈ ఆరోగ్య కేంద్రం మూసివేయడంతో, అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే రోగులు తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీంతో రోగస్థులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సెలవు రోజు అయినప్పటికీ, కనీసం అత్యవసర సేవలైనా అందించాలని, వైద్యాధికారులు విధులకు హాజరు కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతం లోగల ఈ ఆరోగ్య కేంద్రంలో,24 గంటలూ వైద్యసేవలు అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్

**కార్గిల్ యుద్ధ వీరులకు సత్కారం**

**ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న సీనియర్ సభ్యులు రవి ప్రకాష్**



**నంద్యాల ప్రతినిధి. జూలై 26 . (నంది పత్రిక ):**ఆదివారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధ వీరులను సత్కరించి, అమరులైన వీర సైనికులకు నివాళులర్పించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన, కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ ల నిర్వహణలో, సీనియర్ లయన్స్ సభ్యులు జి. రవి ప్రకాష్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వీర సైనికులు శ్రీనివాసులు, మురళి లనుశాలువా, పూల మాల,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ 1999 లో కార్గిల్ ప్రాంతాన్ని ఆక్రమించిన పాకిస్తాన్ సైనికుల్ని తరిమికొట్టి భారత ఆధీనంలోకి తెచ్చుకున్న ఈ రోజును కార్గిల్ విజయ దినోత్సవం గా నిర్వహించి, అమరులైన వీర సైనికులకు నివాళులర్పించి వారి త్యాగాలను మననం చేసుకుంటామని అన్నారు. వారి స్ఫూర్తిగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ సరిహద్దులలో అహర్నిశలు దేశాన్ని కాపాడుతున్న వీర జవాన్ల త్యాగాలు గుర్తుంచుకుని ,దేశ సమగ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధ వీరులు శ్రీనివాసులు,మురళి మాట్లాడుతూ తాము కార్గిల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్నామని అయితే ఎందరో వీరుల ప్రాణ త్యాగం వల్లే కార్గిల్ ని మన ఆధీనంలోకి తెచ్చుకోగలిగామని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న రవి ప్రకాష్ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతి ఏటా కార్గిల్ విజయ దివస్ రోజున మాజీ సైనికులను ఆహ్వానించి సత్కరించడం ప్రశంసనీయం అన్నారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ తన పుట్టినరోజు పురస్కరించుకుని దివ్యాంగులకు ఒక నెల మందుల పంపిణీ కోసం ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ నిజాముద్దీన్, లయన్స్ జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పీ.వీ.సుధాకర రెడ్డి, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు,సీనియర్ లయన్స్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, బదిరి శెట్టి శ్రీకాంత్, రమణయ్య, చంద్రమోహన్,రోడ్డా సుంకయ్య,సాయి మనోజ్, రత్నకుమార్, అమిదల జనార్ధన్, చంద్రమోహన్, ఇమ్మడి రామకృష్ణుడు,తోట శ్రీనివాస్, సుహాస్ రాఘవ,రామయ్య పాల్గొన్నారు.

## నంద్యాలలో. ఘనంగా ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు

**నంద్యాల ప్రతినిధి. జూలై 26 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని శ్రీ బద్రావతి భావనారాయణ స్వామి దేవాలయం నందు చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య 111వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ భీమనపల్లె వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కీర్తి శేషులు ప్రగడ కోటయ్య జయంతిని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందు కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు మంగళగిరి శాసనసభ్యులు మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు చెప్పారు.కీర్తిశేషులు ప్రగడ కోటయ్య రెండుసార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎమ్మెల్సీ, ఒకసారి రాజ్యసభ సభ్యులుగా పదవులు అలంకరించడం జరిగినదని పేర్కొన్నారు. ఆయన ప్రజా జీవితంలో చేనేత వర్గాలకు , చేనేత కార్మికుల సంక్షేమం కోసం అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి చేనేత సొసైటీలు ఏర్పాటు చేసేందుకు కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెన్నా వెంకటేశ్వర్లు, పుత్త రామకృష్ణ , గాజుల వేణుగోపాల్, గాజుల శంకర్, ఉద్దంటి సతీష్ , జి వి రామయ్య, రామచంద్రుడు ,మద్దాలమోహన్ చింతలపల్లె వాసు, కోట నాగరత్నమ్మ ,రామ తులసి ,శోభారాణి ,మరియు నంద్యాల పద్మశాలి సంఘం సభ్యులు,కుల బాంధవులు , పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

### మంత్రి పొన్నం ప్రభాకర్.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సాకుగా చూపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముందుగా కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఒక్కరోజులో ఏర్పడినవి కావని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భారీగా పేరుకుపోయిన వారసత్వ సమస్య అని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు బకాయిలు పెడుతున్న సమయంలో రామచంద్రరావు ఎందుకు మౌనం వహించారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు.నేడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ, దేశంలో తాము పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎక్కడ ఈ పథకాన్ని అమలు చేస్తుందో స్పష్టం చేయాలని మంత్రి సవాల్ విసిరారు. విద్యార్థుల సంక్షేమంపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేయాలని, కనీసం రాష్ట్రాలపై ఉన్న ఆర్థిక భారాన్ని పంచుకుంటూ కేంద్రం కూడా తన వంతు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయస్సును 21 సంవత్సరాలకు తగ్గించాలని చేసిన ప్రతిపాదన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందన్నారు. ఆ అంశంపై సమాధానం చెప్పకుండా దృష్టి మళ్లించేందుకే బీజేపీ నాయకులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరుతో నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసే వయోపరిమితిని 21 సంవత్సరాలకు తగ్గించే ప్రతిపాదనకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ఇస్తుందా? లేదా? అనే విషయాన్ని రామచంద్రరావు స్పష్టంగా చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 విజయవంతం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సహకారం అభినందనీయం.

## భవిష్యత్తులో ఇదే సహకారం అందించి, ఏలూరు జిల్లాను ఆదర్శంగా నిలుపుదాము. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు, బ్యూరో చీఫ్ జూలై 25 నంది పత్రిక:** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శనివారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- 2026 విజయవంతం- రాజకీయ పార్టీలు సహకారం అభినందనీయం, భవిష్యత్తులో కూడా వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు ఇదే సహకారం అందించాలని కోరారు. మిగతా ప్రక్రియపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు లేవనెత్తిన అంశాలుపై జిల్లా కలెక్టరు నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారత ఎన్నికలు సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించి, రాష్ట్రంలో ముందు వరసలో నిలిచామని, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు సహకారం అభినందనీయం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో రాజకీయ పార్టీలు, ఎన్నికలు యంత్రాంగం పరస్పర సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని అన్నారు. జూన్ 15 నుంచి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) ఇంటింటి సర్వేని విజయవంతంగా నిర్వహించి, ఏలూరు జిల్లాలో ప్రత్యేక విస్తృత పునశ్చరణ( ఎస్ ఐ ఆర్)-2026 సంతృప్తికరంగా జరిగి, మొదటి స్థానంలో నిలిచామన్నారు. జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో మేల్ ఓటర్లు 8,01,955, ఫిమేల్ ఓటర్లు 8,42,110, థర్డ్ జెండర్ 128,మొత్తం 16,44,193 మంది ఓటర్లు అని అన్నారు. ఏలూరు జిల్లాలో 1,744 పోలింగు స్టేషన్లు ఉన్నాయన్నారు. నియోజకవర్గాలు వారీగా నం.63 ఉంగుటూరు 2,07,346, నం.64. దెందులూరు 2,25,615, నం.65 ఏలూరు 2,34,948, నం. 67 పోలవరం 2,55,122, నం.68 చింతలపూడి 2,74,003, నం. 70 నూజివీడు 2,40,581, నం.73 కైకలూరు 2,06,578 తెలిపారు. ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ ఐ ఆర్) సవరించిన షెడ్యూల్ నువివరించారు.15.06.2026 నుండి 24.07.2026 వరకు బిఎల్వోలు ఇంటింటి వెళ్ళే కార్యక్రమాలు విజయవంతంగా జరిగిందని తెలిపారు. 24.07. 2026 నాటికి పోలింగు కేంద్రాలు హేతుబద్ధీకరణ పూర్తిచేసుకున్నామని, 31.07. 2026 నాటికి ముసాయిదా ఎన్నికల ప్రచురణ అని తెలిపారు. 31.07. 2026 నుండి 30.08. 2026 వరకు క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలు దాఖలు చేసే కాలవ్యవధి ఉన్నదని, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పరిశీలన చేసుకోవాలని



అన్నారు.31.07.2026 నుండి 28.09.2026 వరకు నోటీసు దశ/క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలు, పరిష్కారాలు ఉంటాయని,03.10.2026 తుది ఓటర్ల జాబితా ప్రచురణ అని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి యల్.దేవకీదేవి, ఎలక్షన్ కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపర్డెంటు వై.వి. లక్ష్మీకుమారి, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు ఆర్.రామ మోహన్ రావు ఐయన్ సి, వి.స్టాన్లీబాబు, ఎల్.వి. సుభాష్ వైఎస్ఆర్సిపి, యం.వెంకట నాగరాజు జనసేన, ఏ.రతన్ కాంత్ బిఎస్పీ, యస్. అచ్యుత బాబు టిడిపి, కె.శ్రీనివాసు, డి.యన్.వి.డి. ప్రసాదు, సిపిఐ(యం), నెరుసు నెలరాజ బిజెపి, తదితర ప్రతినిధులు పాల్గొన్నారు

# నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ



**నంద్యాల బ్యూరో, జూలై 26(నంది పత్రిక):-** జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో నేడు (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్)" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా కార్యక్రమంలో సమర్పించవచ్చని, అలాగే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క వైఎస్సార్సీపీ పార్టీ సానుభూతి పరుల ఓటరు నమోదు చేయించండి.....

### నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయబావుటా ఎగురవేద్దాం...

### అందరం కలిసి కట్టుగా పని చేద్దాం.....

### వైఎస్సార్సీపీ పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందిద్దాం....



వైఎస్సార్సీపీ ఏ కార్యక్రమాన్ని అప్పజెప్పిన విజయవంతం చేయాలని పిలుపు నిచ్చిన... మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు పాల్గొన్న మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు సన్నల జనార్ధన్ రెడ్డి,అధికార ప్రతినిధి, సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవి రెడ్డి,జిల్లెళ్ళ శంకర్ రెడ్డి,రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శి కుమ్మరి సురేష్, బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు తల్లం సుబ్రమణ్యం,తోట బుచ్చిరెడ్డి, జిటి వెంకటరామిరెడ్డి, సాయినాథరెడ్డి,పార్థసారథి రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,నందవరం తులసీశ్వర్ రెడ్డి, బండి బ్రహ్మానంద రెడ్డి,కైప ప్రతాప్ రెడ్డి, కైప ప్రతాప్ యాదవ్, పాతపాడు వెంకటేశ్వర రెడ్డి,గోపవరం గోపాల్ రెడ్డి,టంగుటూరు సురేష్ కుమార్ రెడ్డి, హనుమంత రెడ్డి, ఈశ్వర్ నాయక్,పెద్దరాజుపాలెం మోహన్, కూరగాయల రహిమాన్,గడ్డం అమీర్, నొస్సం సాంబశివారెడ్డి,సంజీవ గౌడ్,సుబ్బారాయుడు, హైదర్, మీరసేన్ అబ్బాస్,సూర కిషోర్,వేములపాడు సురేష్,ఎంపిటిసి వెంకట సుబ్బయ్య,దేవుడు, చెర్లొకొత్తూరు చిన్నప రెడ్డి, చెర్లోపల్లి వెంకటేశ్వర్లు,వడ్డే వెంకయ్య,మెట్టుపల్లి మేకలవెంకటేశ్వర రెడ్డి,నర్సిరెడ్డి,గౌండా సుబ్బయ్య,గౌండా కంబగిరి,గౌండా మహబూబ్ బాషా(రోబో), రామతీర్థం సురేష్, జూనుంతల మధుసూదన్ రెడ్డి,కొత్తపేట రమణ,పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి,రామాపురం వెంకట సుబ్బారెడ్డి,బొబ్బల మధు,సంఘపట్నం అంజి,దస్తగిరి,చెన్నంపల్లె సుబ్బారెడ్డి,రామేశ్వర్ రెడ్డి,శివవరం విరూపాక్ష రెడ్డి,సుంకేసుల పార్థ సారథి రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,చనుగొండ్ల మహేశ్వర్ రెడ్డి, కాశీపురం తిరుమల్లేశ్వర రెడ్డి,సింగనపల్లె భాస్కర్,పుల్లారెడ్డి, తమ్మడపల్లె మధు,సోషల్ మీడియా మండల అధ్యక్షుడు సాధక్ హుస్సేన్, శశి,రామకృష్ణాపురం కురువ నాగేంద్ర, బనగానపల్లె,అవుకు మండలాల బూత్ లెవెల్ ఏజెంట్ లు పాల్గొన్నారు.

# సమస్యను ముందు గానే గుర్తిస్తే విజయా వకాశాలు ఎక్కువ

### దేశంలో సుమారు 2.8 కోట్ల మంది సంతాన లేమి సమస్యతో బాధపడుతున్న వారే

### గిఫ్ట్ పెర్టిలిటి హాస్పిటల్లో ఉచిత పెర్టిలిటి క్యాంప్ ను ప్రారంభించిన కలెక్టర్ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 25 నంది పత్రిక** పీల్చే గాలి, తాగే నీరు, తినే తిండి మనిషిని విషతుల్యం చేస్తుంటే మరో వైపు ఆలస్య వివాహాలు సంతానో త్పత్తికిపై తీవ్ర ప్రభావం చూపుతు న్నాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. వరల్డ్ ఐవిఎఫ్ డే సందర్భంగా భీమవరం గిఫ్ట్ పెర్టిలిటి హాస్పిటల్లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత పెర్టిలిటి క్యాంప్ ను కలెక్టర్ నాగరాణి ప్రారంభించి మాట్లాడారు. దేశంలో సుమారు 2.8 కోట్ల మంది సంతాన లేమి సమస్యతో బాధపడుతున్నట్లు అంచనా అని, సమాజంలో ఉన్న అపోహలు విమర్శల భయంతో చాలా మంది వైద్యులను సంప్రదించడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు వచ్చిన టెక్నాలజీతో ఎటువంటి సమస్య కు అయిన పరిష్కా రం ఉంటుందన్నారు. సంతానాలేమీ సమస్యలతో వచ్చే దంపతుల్లో ఒకప్పు డు వందలో ఒకరికి ఇన్ ఫెర్టిలిటి ప్రక్రియ అవసరం ఏర్పడితే, ఇప్పుడు 10 నుంచి 15 మందికి చేయా ల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గిఫ్ట్ పెర్టిలిటి హాస్పిటల్ వైద్యులు డా విఎస్ శిల్ప మాట్లాడుతూ 30 ఏళ్లలోపు దంపతులు ఏడాదిపాటు సహజంగా గర్భం దాల్చకపోతే ఫెర్టిలిటీ నిపుణులను సంప్ర దించాలని, సమస్య ను ముందుగానే గుర్తిస్తే విజయా వకాశాలు బాగుంటా యన్నారు. అనంతరం కలెక్టర్ ను సత్కరించారు. కార్యక్రమంలో డా జేఎస్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ఉద్యోగాల పేరుతో చీటింగ్: విజయవాడ దంపతులపై హైదరాబాద్‌లో కేసు

విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసగించిన విజయవాడకు చెందిన దంపతులపై హైదరాబాద్‌లో కేసు నమోదైంది. సౌజన్య, శ్రీనివాస్ అనే ఈ జంట బేగంపేటలో 'ఫ్లయింగ్ బోర్డర్ కన్సల్టెన్సీ' పేరుతో సంస్థను నడుపుతూ ఈ మోసాలకు పాల్పడినట్లు పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం, ఈ దంపతులు విదేశాల్లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి నుంచి రూ.4 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు వసూలు చేశారు. నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోగా, కట్టిన డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (జజూ) పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి మోసం వల్ల తెలంగాణ వ్యాప్తంగా సుమారు 2,000 మంది ప్రభావితమై ఉండొచ్చని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే జంటపై గతవారమే విజయవాడలో ఇలాంటి మోసం కేసులోనే అరెస్ట్ అయ్యారని, బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత కూడా మళ్లీ మోసాలు కొనసాగిస్తున్నారని బాధితులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సీసీఎస్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 318 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విజయవాడ సైబర్‌క్రైమ్ పోలీసుల దర్యాప్తులో ఈ దంపతుల మోసం భారీ స్థాయిలో ఉన్నట్లు తేలింది. యూకే, అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో నైపుణ్యం ఉన్న, లేని ఉద్యోగాల పేరుతో దాదాపు 750 మంది నిరుద్యోగుల నుంచి సుమారు రూ.11.46 కోట్ల నుంచి రూ.12 కోట్ల వరకు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కొంతకాలం పరారీలో ఉన్న వీరిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

వసూలు చేసిన డబ్బులో కొంత భాగాన్ని ఈ దంపతులు రియల్ ఎస్టేట్ రంగంలోకి మళ్లించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 2024-2026 మధ్య కంకిపాడులో రూ.1.42 కోట్ల విలువైన మూడు ప్లాట్లను కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

# టమాటా ధరలపై తప్పుడు ప్రచారం.. రైతుల ప్రయోజనాలతో చెలగాటమా?: మంత్రి అచ్చెన్నాయుడు

### - వాస్తవాలు తెలుసుకోకుండా రైతుల సమస్యలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదు

### - రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా మార్కెట్ పరిస్థితులపై నిరంతర సమీక్ష

### - జూలై 5 నుంచి 261 టన్నుల టమాటా కొనుగోలు.. రైతు బజార్లలో నో లాస్‌నో ప్రాఫిట్ విధానంలో విక్రయాలు

**అమరావతి, బ్యూరో చీఫ్ జూలై 25: నంది పత్రిక** టమాటా ధరలపై వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా రైతులకు కిలోకు కేవలం రూ.2 మాత్రమే లభిస్తోందంటూ గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. వాస్తవాలను వక్రీకరించి రైతులను అయోమయానికి గురిచేసేలా ప్రచారం చేయడం సరికాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో టమాటా సగటు ధర కిలోకు రూ.10.55గా ఉందని, అన్నమయ్య జిల్లాలో రూ.10.58, మదనపల్లె మార్కెట్‌లో రూ.11గా ధర నమోదవుతోందని మంత్రి తెలిపారు. నిన్నటి మార్కెట్ ధరలను పరిశీలిస్తే వివిధ మార్కెట్లలో కనిష్టంగా రూ.6 నుంచి గరిష్టంగా రూ.16 వరకు ధరలు ఉన్నాయని వివరించారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా టమాటా రైతులకు కిలోకు కేవలం రూ.2 మాత్రమే లభిస్తోందని చెప్పడం వాస్తవ విరుద్ధమని అన్నారు.

చెప్పార రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు మార్కెట్‌లో సరఫరా, డిమాండ్‌ను సమతుల్యం చేసేందుకు వ్యవసాయ మార్కెటింగ్, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ ఏడాది అధిక దిగుబడుల కారణంగా మార్కెట్లకు టమాటా రాక పెరిగినప్పటికీ, ముందస్తు ప్రణాళికలో భాగంగా సాగు విస్తీర్ణాన్ని క్రమంగా తగ్గించడం, దశలవారీగా నాట్లు వేయించడం వంటి చర్యల ద్వారా ఒకేసారి అధిక సరఫరా ఏర్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు. జూలై నెలలో మార్కెట్లకు రోజువారీగా సగటున 5,000 నుంచి 5,500 మెట్రిక్ టన్నుల టమాటా రాకలు నమోదవుతున్నాయని, నిన్న వివిధ మార్కెట్లకు సుమారు 6,000 నుంచి 7,000 మెట్రిక్ టన్నుల వరకు రాకలు వచ్చాయని మంత్రి తెలిపారు. 12,225 మెట్రిక్ టన్నుల టమాటా రాకలు నమోదయ్యాయని, రాప్తాడు మార్కెట్‌లో భారీ స్థాయిలో లావాదేవీలు జరిగాయని ప్రచారం చేయడం కూడా వాస్తవాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. రాప్తాడు మార్కెట్‌లో టమాటా రాకలే నమోదు కాలేదని తెలిపారు. గత రెండేళ్లలో మొత్తం సీజన్‌లో టమాటా ధరలు కిలోకు రూ.3 నుంచి రూ.6 మధ్యే ఉన్నాయంటూ చేస్తున్న ప్రచారం కూడా వాస్తవాలను వక్రీకరించేదేనని మంత్రి అన్నారు. 2024, 2025 సంవత్సరాల్లో పలు నెలల్లో టమాటా ధరలు ఈ స్థాయికి మించి గణనీయంగా నమోదయ్యాయని వివరించారు. రైతుల సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించి ప్రచారం చేయకుండా, క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం




ప్రభుత్వం చేపడుతున్న మార్కెట్ జోక్య చర్యల్లో భాగంగా ఈ ఏడాది జూలై 5 నుంచి ఇప్పటివరకు సుమారు 261 టన్నుల టమాటాను సేకరించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సేకరించిన టమాటాలను రాష్ట్రంలోని రైతు బజార్లలో 'నో లాస్‌నో ప్రాఫిట్' విధానంలో వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. రైతుల కష్టాలను రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకోవడం కాకుండా, వారి సమస్యలకు పరిష్కారం చూపడంపై దృష్టి పెట్టాలని మంత్రి హితవు పలికారు. నిరాధార ప్రచారాలను నమ్మి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యాన, మార్కెటింగ్ శాఖలు మార్కెట్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతుల ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. రైతుల పేరుతో రాజకీయాలు చేయడం కాదని, వారికి అండగా నిలిచి వారి ప్రయోజనాలను కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# వికసిద్భారత్ జి రాంజీ పథకం ద్వారా ఉద్యానవన పంటలను సాగు చేసి రైతులు అభివృద్ధి చెందాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 25 నందిపత్రిక** వికసిత్ భారత్ జి రామ్ జి పథకం ద్వారా ఉద్యానవన పంటలను సాగు చేసి రైతులు అభివృ ద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామంలో విస్తృత స్థాయిలో ఉద్యాన పంటలు ప్రోత్స హించడానికిజిల్లా కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1500 ఎకరాల్లో ఉద్యాన వన పంటలుసాగు చేయుట ప్రభుత్వ లక్ష్యం కాగా ఇప్పటికీ 250 ఎకరాలలో వివిధ రకాలైన ఉద్యానవన పంటలు సాగు చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. వికసిత్ భారత్ జి రామ్ జి పథకం క్రింద కూలీలకు కనీసం 312 రూపాయలు కనీస వేతనంగా వస్తుందని చెప్పారు. పథకం క్రింద సంవ త్సరానికి ప్రతి కుటుంబానికి 40,వేల రూపాయ లు కనీసం వేతనం వస్తుందని ఆమె చెప్పారు. ఈ పథకంలో చిరకాలం గా రైతులకు ఉపయోగపడే పనులను చేపట్టడం జరుగుతుందనిఆమె ఆమె చెప్పారు. ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం మొక్కలు నాటి నుండి మూడు సంవత్సరాల వరకు మొక్కలను కాపాడు కోవడానికి ఒక లక్ష 13 వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లాలో కేవలం వరి పంటలు పండు తాయని ఇతర పంటలు పండవనే అపోహలను రైతులు విడిచి పెట్టాలన్నారు. జిల్లాలో కేవలం వరి పంటలకే పరిమితం కాకుండా ఉద్యాన వన పంటలు మామిడి,పామాయి ల్ ,కోకో జామ, కొబ్బరి మునగ, సీతాఫలం, నేరేడు పంటలను సాగుచేయడానికి రైతులు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా రైతు మామిడి తోటలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉండి శాసనసభ్యులు తనయుడు భరత్, దోమ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ అప్పారావు, ఏపీ డి స్వాతి ఎంపీడీవో రామప్రసాద్,తహసీల్దార్ లక్ష్మీ, ఏ.పి.ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# కూకట్‌పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకుల దుర్మరణం

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అతివేగంతో వచ్చిన టిప్పర్ లారీ స్కూటీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. మహేశ్ (17), లక్ష్మీ తేజ (17) మరో స్నేహితుడితో కలిసి క్రికెట్ ఆడేందుకు ఒకే స్కూటీపై వెళు_న్నారు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేరుకోగానే, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన టిప్పర్ వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహేశ్, లక్ష్మీ తేజల తలలకు తీవ్ర గాయాలు కావడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. వీరితో పాటు ఉన్న మరో యువకుడికి తీవ్ర గాయాలవ్వగా, చికిత్స నిమిత్తం హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగమే ప్రమాదానికి కారణమా అనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దుర్ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# గిరిజన విద్యార్థుల ఆరోగ్య భద్రతపై రాజీపడేదిలేదు
# నిర్లక్ష్యానికి కారకులకుపై చర్యలు తప్పవు





## రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి

**విజయవాడ బ్యూరో చీఫ్ జూలై 26 నంది పత్రిక**ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే గిరిజన విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి హెచ్చరించారు. వర రామచంద్ర పురం మండలం సోములగూడెం ఆశ్రమ పాఠశాలలో ఆదివారం ఆమె మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పర్యటించారు. సోములగూడెం ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురై చింతూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆమె పరామర్శించారు. ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్య పరిస్థితిని, వారికి అందుతున్న వైద్యసేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులను కలిసి వారికి మనోధైర్యం కల్పించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, పూర్తి స్థాయిలో కోలుకునే వరకు వైద్యులు నిరంతరం పర్యవేక్షించాలని ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం సోములగూడెం ఆశ్రమ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాల, నిత్యావసర సరుకులు స్టోర్ రూమ్‌లతో పాటు పరిసరాలను నిశితంగా పరిశీలించారు. వంట తయారీలో పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారి ఆరోగ్య పరిస్థితి , పాఠశాలలో అందుతున్న వసతుల గురించి అడిగితెలుసుకున్నారు. గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతమైతే బాధ్యులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, సొసైటీ అధ్యక్షులు గొంది చంద్రయ్య, బూత్ ఇంచార్జి బ్రహ్మయ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.





# చింతలపూడిలో టీటీడీ ఉచిత వైద్య శిబిరం ప్రారంభం





## రోషన్ కుమార్, చింతమనేని చేతుల మీదుగా వైద్య శిబిరం ప్రారంభం
## డా. గుడారు జగదీష్ ఆధ్వర్యంలో భారీ ఉచిత వైద్య శిబిరం
## పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు టీటీడీ చొరవ
## ఆర్‌కే కన్వెన్షన్‌లో సందడి చేసిన ఉచిత వైద్య శిబిరం

**చింతలపూడి బ్యూరో చీఫ్ జులై 26 నందిపత్రిక** వచ్చి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం మరోసారి ముందుకు వచ్చింది. శ్రీ చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో చింతలపూడిలోని ఆర్‌కే కన్వెన్షన్‌లో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు.ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా. గుడారు జగదీష్ మీా నాతీష్త్రశీ మరియు వారి వైద్య బృందం ఈ శిబిరాన్ని పర్యవేక్షిస్తున్నారు. సాధారణ ఆరోగ్య పరీక్షలు, బీపీ, షుగర్, ఆర్థో సంబంధిత సమస్యలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా మంచి వైద్యం అందాలన్నదే మా లక్ష్యం. టీటీడీ మరియు చింతమనేని ట్రస్ట్ సంయుక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు.కార్యక్రమంలో వైద్యులు, ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఉదయం నుంచే శిబిరానికి ప్రజలు బారులు తీరి వైద్య సేవలు పొందారు. సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు.



# పిజిఆర్‌ఎస్ సేవలపై పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ఏలూరు బ్యూరో చీఫ్, , జూలై 26 నంది పత్రిక:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయి ని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చన్నారు. . ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్కులు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు.

క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ ష్ట్రజూం://జూస్త్రతీం.ఖజూ.స్త్రశీజ.అఅ/ఎశీఎవ/ూ=+తీఅవఋఅ ఎవ ఖీవవఎఋఎఎ కు చేరుతుందని అన్నారు.

ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ వెట్రిసెల్వి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# యాదావిధిగా నేడు (జూలై 27న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్, జూలై 26, నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జూలై 27వ తేదీన జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారులి. అదేవిధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీల స్వీకరణ, పరిశీలన మరియు పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా మరియు మండల స్థాయి అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవఎశీఋఎ.ఖజూ.స్త్రశీజ.అఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కార ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్రదించవచ్చని సూచించారు. క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని మీరు పెట్టుకున్న అర్జీ నెంబర్ కి ఫీడ్ బ్యాక్ ఇస్తే, తదుపరి సంబంధిత అధికారి మిమ్మల్ని సంప్రదిస్తారని అన్నారు. నడవలేని వారు, మంచానికే పరిమితమైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పిజిఆర్ఎస్ కేంద్రాలకు తీసుకురావద్దని తెలిపారు. అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# వీపిజిఆర్ఎస్ సేవలపై పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప బ్యూరో చీఫూ లై 26 నంది పత్రిక:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ. ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చన్నారు. . ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్కులు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు.క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ ష్ట్రజూం://జూస్త్రతీం.ఖజూ.స్త్రశీజ.అఅ/ఎశీఎవ/ూ=+తీఅవఋఅఎవ ఖీవవఎఋఎఎ కు చేరుతుందని అన్నారు. ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా స్వర్గీయ శ్రీ ప్రగడ కోటయ్య జయంతి వేడుకలు.

## భారతదేశంలో వస్త్ర కళలలో చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం బ్యూరో చీఫ్ జులై 26 నంది పత్రిక** చేనేత బాంధవుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఆర్వో పీ. ప్రభాకర్,జిల్లా జౌళిశాఖ శాఖ ఏడి ఎ.అప్పారావు, జిల్లా పరిశ్రమలశాఖ మంగపతిరావు, ఎల్ .డి.ఎం.నాగేంద్ర ప్రసాద్ తో కలిసి ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలోని వస్త్ర కళలలో చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి లేని ప్రాముఖ్యత చేనేత రంగంలో భారత దేశానికి ఉందని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి విదేశాల లో తమ వస్త్రాలకు ప్రాముఖ్యత తగ్గి పోతుందని స్వదేశీ వస్త్ర కార్మికుల నైపుణ్యం తగ్గించేందుకు అనేక ఇబ్బందులకు గురి చేశారనిఈ సందర్భం గా తెలియజేశారు. ఎన్నో ఒడిదుడు కులు ఎదుర్కొని చేనేత రంగాన్ని ప్రపంచపటంలోనే గుర్తింపు తీసుకు వచ్చిన ఘనత ఆయనదన్నారు. 16 వేల ఎకరాలు భూములను అవసర మైన వాటికి హక్కు లు కల్పించే విధంగా పోరాడిన ఘనత ఆయనకు దక్కు తుందని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కోసం తన జీవితాంతం కృషి చేసిన మహనీయు డు ప్రగడ కోటయ్య అని కొనియాడారు. చేనేత రంగాన్ని ఆదుకోవడానికి, నేత కార్మికుల ఆర్థిక పురోగతికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. చేనేత రంగానికి ఆయన వేసిన పునాదులు నేటికీ ఎంతోమందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. చేనేత కార్మికు లకు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు, సబ్సిడీలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవా లని అన్నారు. స్థానిక చేనేత వస్త్రాలను ప్రోత్స హించాల్సిన బాధ్య త సమాజంలో ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో పీ. ప్రభాకర్, జిల్లా చేనేత జౌళి శాఖ శాఖ ఏడి ఎ. అప్పారావు, జిల్లా పరిశ్రమల శాఖ మంగపతిరావు, ఎల్ డి .ఎం నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు...



# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ

**- రైతులకు పంట రక్షణ, నేల తేమ సంరక్షణపై ప్రత్యేక దృష్టి**
**- క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలి..**
**ప్రత్యామ్నాయ పంటలు, అత్యవసర విత్తన ప్రణాళికను మిషన్ విధానంలో అమలు చేయాలి**
**- 24ఐ7 రాష్ట్ర ఎల్‌నినో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి**
**- రైతులకు నిరంతరం వాతావరణ, పంటలపై సూచనలు అందించాలి: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి బ్యూరో చీఫ్, జూలై 26: నంది పత్రిక**
రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షపాతం లోటు కొనసాగుతున్న నేపథ్యంలో ఎల్‌నినో పరిస్థితులను నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తూ రైతుల పంటలను రక్షించేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. పంటల రక్షణ, నేలలో తేమ సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, అత్యవసర విత్తనాల లభ్యత, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ విధానాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల క్షేత్రస్థాయి అధికారులతో ఆదివారం వెబినార్ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నైరుతి రుతుపవనాల కాలంలో జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా లోటుగా నమోదైందన్నారు. సీజన్ సాధారణ వర్షపాతం 580.1 మి.మీ. కాగా, ప్రస్తుత తేదీ నాటికి సాధారణంగా 225.7 మి.మీ. వర్షపాతం నమోదవ్వాల్సి ఉందని, అయితే కేవలం 104.5 మి.మీ. మాత్రమే నమోదై 53.7 శాతం లోటు ఏర్పడిందని వివరించారు. మొత్తం 28 జిల్లాల్లో 21 జిల్లాలు 'వర్షపాతం లోటు' కేటగిరీలో ఉన్నాయని తెలిపారు. పశ్చిమ గోదావరి, అన్నమయ్య, తూర్పు గోదావరి, విశాఖపట్నం, చిత్తూరు, ప్రకాశం జిల్లాలు కలిపి ఆరు జిల్లాలు 'తీవ్ర వర్షపాతం లోటు' కేటగిరీలో ఉన్నాయని, నెల్లూరు జిల్లాలో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైందని చెప్పారు. మండల స్థాయిలో 249 మండలాలు 'తీవ్ర వర్షపాతం లోటు'లో, 359 మండలాలు 'వర్షపాతం లోటు'లో ఉండగా, కేవలం రెండు మండలాల్లో మాత్రమే 'అత్యధిక వర్షపాతం' నమోదైందని మంత్రి తెలిపారు. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, కోస్తాంధ్ర, రాయలసీమ అనే నాలుగు వ్యవసాయ వాతావరణ మండలాలన్నీ ఇప్పటికీ 'వర్షపాతం లోటు' కేటగిరీలోనే కొనసాగుతున్నాయని చెప్పారు. వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా జిల్లాస్థాయి ప్రమాద అంచనాలు, రైతులకు సూచనలు, ప్రత్యామ్నాయ విత్తనాల ప్రణాళిక మరియు దశలవారీ పంటల అత్యవసర ప్రణాళిక చర్యలను ఇప్పటికే ప్రారంభించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంచనా వేసిన 8,489 రైతు సేవా కేంద్రాలు మరియు 688 మండలాల్లో, 1,357 రైతు సేవా కేంద్రాలు, 168 మండలాలు అధిక ప్రమాద స్థాయిలో ఉన్నాయని వివరించారు.

**సాగు విస్తీర్ణంపై ప్రత్యేక దృష్టి** జూలై 25 నాటికి, 12 జిల్లాల్లో సాధారణంగా సాగు కావాల్సిన విస్తీర్ణంలో 50 శాతం కంటే తక్కువ విస్తీర్ణంలోనే పంటలు సాగయ్యాయని మంత్రి తెలిపారు. అన్నమయ్య జిల్లాలో 9 శాతం, బాపట్లలో 5 శాతం, ప్రకాశంలో 15 శాతం మరియు మార్కాపురంలో 15 శాతంతో పరిస్థితి అత్యంత ప్రభావితంగా ఉందన్నారు. మరో 10 జిల్లాల్లో సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే 51 శాతం నుంచి 100 శాతం మధ్య సాగు నమోదైందని చెప్పారు. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి సహా ఆరు జిల్లాల్లో సాధారణ సాగు స్థాయిని మించి సాగు నమోదైందని మంత్రి వివరించారు. అధిక ప్రమాదంలో ఉన్న 168 మండలాల్లో, సీజన్ సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే 39 శాతం సాగు నమోదైందని తెలిపారు. కర్నూలు జిల్లాలోని అధిక ప్రమాద మండలాలు సాగులో ముందంజలో ఉండగా, మార్కాపురం ప్రాంతంలోని అధిక ప్రమాద మండలాలు రాష్ట్రంలో అత్యంత వెనుకబడి ఉన్నాయని చెప్పారు. సీజన్ సాధారణ పంట విస్తీర్ణం 30.84 లక్షల హెక్టార్లు కాగా, ఇప్పటివరకు మొత్తం 16.35 లక్షల హెక్టార్లలో పంటలు సాగయ్యాయని, ఇది సీజన్ సాధారణ విస్తీర్ణంలో 39 శాతం మరియు ప్రస్తుత తేదీ నాటికి సాధారణంగా ఉండాల్సిన విస్తీర్ణంలో 74 శాతమని మంత్రి తెలిపారు. జనుము/మెస్తా, వరి, సోయాబీన్ , పత్తి పంటల సాగు తులనాత్మకంగా మెరుగైన పురోగతిని చూపుతోందని, వేరుశనగ, పొద్దుతిరుగుడు, జొన్న, ఉలవ పంటల సాగు గణనీయంగా వెనుకబడి ఉందని వివరించారు. రాష్ట్రంలో ప్రధాన పంటైన వరి, సీజన్ సాధారణ సాగు విస్తీర్ణంలో 34 శాతం, సాధారణంగా ఉండాల్సిన విస్తీర్ణంలో 79 శాతంగా నమోదైందని మంత్రి తెలిపారు.

**పీఎండీఎస్ ద్వారా రైతులకు విస్తృత సూచనలు**
రైతు సాధికార సంస్థపీఎండీఎస్ కింద 23 లక్షల మంది రైతులు, 25 లక్షల ఎకరాల లక్ష్యానికి గాను, ఇప్పటివరకు 14.82 లక్షల మంది రైతులు అంటే 67 శాతం, 16.67 లక్షల ఎకరాలు అంటే 64 శాతం లక్ష్యాన్ని సాధించామని మంత్రి తెలిపారు. పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ కింద 4.19 లక్షల మంది రైతులు అంటే 28 శాతం, 4.20 లక్షల ఎకరాలు అంటే 25 శాతం పురోగతి నమోదైందన్నారు. అంతరకృషి, ఆకులపై ఎరువుల పిచికారీ, నేలలో తేమ సంరక్షణ, పంట పొలాల సరిహద్దుల్లో పంటల సాగుకు సంబంధించి రైతులకు 1.68 కోట్ల సూచనలు జారీ చేశామని మంత్రి తెలిపారు. కందులు, పెసలు, కొర్రలు, మినుములు, నువ్వులకు సంబంధించిన 14,078 క్వింటాళ్ల అత్యవసర ప్రత్యామ్నాయ విత్తనాలను ఏపీ స్టేట్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా సిద్ధం చేశామని చెప్పారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధనా కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాల్లో కూడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరి పంట నుంచి ఇతర పంటలకు మార్పిడి చేయడానికి నిర్దేశించిన 1.29 లక్షల హెక్టార్ల లక్ష్యానికి గాను, ఇప్పటివరకు 11,422 హెక్టార్లు అంటే 9 శాతం మాత్రమే సాధించామని మంత్రి తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగును మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**అత్యవసర విత్తన ప్రణాళిక అమలు చేయాలి**
మొదటి దశలో జూలై 31 నాటికి ప్రధానంగా అనంతపురం, కర్నూలు, మార్కాపురం ప్రాంతాల్లోని 1.78 లక్షల హెక్టార్లకు 26,950 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని మంత్రి తెలిపారు. రెండో దశలో ఆగస్టు 15 నాటికి 21 జిల్లాల్లోని 429 మండలాల్లో 4.78 లక్షల హెక్టార్లకు అదనంగా 95,838 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని చెప్పారు. అవసరమైన విత్తనాలను సకాలంలో రైతులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

**జిల్లా వ్యవసాయ అధికారులకు కీలక ఆదేశాలు**
నీటిపారుదల ఆయకట్టు ప్రాంతాల్లో కూడా జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోవడం, కాలువల ద్వారా నీటి విడుదలలు తక్కువగా ఉండటాన్ని దృష్టిలో ఉంచుకొని, నీటిపారుదల, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా కాలువ చివరి ప్రాంతాలు, తేమ కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. దీర్ఘకాలిక వరి రకాల నుంచి ఇతర ప్రత్యామ్నాయ పంటలకు మారేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పరిపాలన, వ్యవసాయ అనుబంధ శాఖలు, శాస్త్రవేత్తలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు , ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రత్యేక జిల్లా సమీక్ష, సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితిని ప్రతిరోజూ నిశితంగా పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు అవసరమైన పంట రక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని స్పష్టం చేశారు. ఇంకా అమలు చేయని ప్రాంతాలతోపాటు ప్రధాన పంట సాగు ప్రాంతాల్లో కూడా పీఎండీఎస్ విత్తన పెల్లెటైజేషన్ కార్యక్రమాలను మిషన్ విధానంలో చేపట్టాలని సూచించారు. రైతుల వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రాంతాలవారీ ప్రత్యేక సూచనలను క్రమం తప్పకుండా రైతులకు పంపించాలని మంత్రి తెలిపారు. జిల్లా వ్యవసాయ అత్యవసర ప్రణాళికలకు అనుగుణంగా డీఏఏటీటీసీలు, కేవీకేలు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సంప్రదించి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల్లో అత్యధిక సంఖ్యలో రైతులు నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావ నివారణ చర్యలను సమర్థంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని అంశాల ప్రస్తుత పరిస్థితిని జిల్లా వనరుల కేంద్రాలు సమీక్షించాలని తెలిపారు. జిల్లా ప్రత్యేక రైతు సూచనలను విస్తృతంగా తెలియజేయడానికి ఐసీసీ హెల్ప్‌లైన్ 155251, టెలివిజన్, రేడియో, పత్రికలు, సామాజిక మాధ్యమాలు, ఐవీఆర్ఎస్/ఎస్ఎంఎస్, వాట్సాప్, రైతు సేవా కేంద్రాల ద్వారా విస్తృత రైతు సమాచార ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

**24ఐ7 రాష్ట్ర ఎల్‌నినో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
అన్ని జిల్లాలు, మండలాలు, రైతు సేవా కేంద్రాల్లో మిషన్ విధానంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రాష్ట్ర ఎల్‌నినో



పంట రక్షణ మిషన్‌ను ప్రారంభించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. వాతావరణం, ఉపగ్రహ సమాచారం, నీటి లభ్యత, క్షేత్రస్థాయి సమాచారాన్ని సమీకరించే విధంగా 24ఐ7 రాష్ట్ర ఎల్‌నినో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. దీని ద్వారా రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, సకాలంలో సూచనలు ఇవ్వడం మరియు తక్షణ చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, కృషి విజ్ఞాన కేంద్రాలు, సంబంధిత శాఖలు, నీటిపారుదల శాఖ సంయుక్త క్షేత్ర పర్యటనల ద్వారా మండల స్థాయిలో శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. వాతావరణ సూచనలు, అత్యవసర పంటల ప్రణాళిక, నేలలో తేమ సంరక్షణ మరియు పంటలు వాడిపోవడం, ఎండిపోవడం నివారించడానికి తక్కువ ఖర్చుతో చేపట్టగల చర్యలపై ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సలహాలతో ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రతిరోజూ రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్థానిక పంటల విధానం, నేల రకం, వర్షపాతం, నీటిపారుదల, భూగర్భ జలాల లభ్యత ఆధారంగా వరి నుంచి అనువైన ఆరుతడి పంటలకు మారేలా ప్రతి రైతు సేవా కేంద్రానికి ప్రత్యేక పంటల సూచనలు జారీ చేయాలని తెలిపారు. పంటలను కాపాడేందుకు అవసరమైన రక్షక తడులకు ప్రాధాన్యం ఇవ్వడం, కాలువల నీటి విడుదలలను శాస్త్రీయంగా ప్రణాళిక చేయడం మరియు సూక్ష్మ నీటిపారుదల విధానాలను అమలు చేయడం ద్వారా శాస్త్రీయ నీటి నిర్వహణ చేపట్టాలని మంత్రి సూచించారు. అత్యవసర విత్తనాలు, సూక్ష్మ పోషకాలు, ఆకులపై పిచికారీ చేసే పోషకాలు మరియు తక్కువ ఖర్చుతో లభించే యాంటీ-ట్రాన్స్‌పిరెంట్లు సహా అవసరమైన వ్యవసాయ ఉత్పాదకాలను సకాలంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కరువును తట్టుకునే విత్తనాలు, బిందు సేద్యం, మల్చింగ్, వ్యవసాయ చెరువులు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి వాతావరణ మార్పులను తట్టుకునే సాంకేతిక పరిజ్ఞానాలకు లక్ష్యిత రాయితీలు అందించాలని మంత్రి తెలిపారు. ప్రతి వారం జిల్లా సమీక్ష కమిటీ సమావేశాలు నిర్వహించడం, పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం ద్వారా జిల్లాస్థాయి పర్యవేక్షణను బలోపేతం చేయాలని ఆదేశించారు.

**పంటల బీమా నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలి**
ఖరీఫ్2026లో నోటిఫై చేసిన వరి మినహా అన్ని పంటలకు పంటల బీమా పీఎంఎఫ్‌బీవై మరియు ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద నమోదు చేసుకునే చివరి తేదీ 2026 జూలై 31 అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వరి పంటకు చివరి తేదీ 2026 ఆగస్టు 15 అని చెప్పారు. అర్హులైన రైతులు గరిష్ఠ సంఖ్యలో నమోదు అయ్యేలా సంబంధిత భాగస్వాములందరూ విస్తృత అవగాహన మరియు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఖరీఫ్2026 సీజన్‌లో రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు, ప్రభుత్వం జారీ చేసే ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షపాతం లోటు పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి, రైతులకు అవసరమైన సూచనలు, ప్రత్యామ్నాయ పంటలు, అత్యవసర విత్తనాలు మరియు పంట రక్షణ చర్యలను సకాలంలో అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, డైరెక్టర్ మంజీర్ జిలాని, రైతు సాధికారిక సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, 28 జిల్లాల డీఏవోలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## చేనేతరంగం, చేనేత కార్మికులు సంక్షేమం కోసం కృషిచేసిన శ్రీ ప్రగడ కోటయ్య జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకం.

**శ్రీ ప్రగడ కోటయ్య జయంతి ఉత్సవాలు ఏలూరు జిల్లాలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ...**





**ఏలూరు బ్యూరో చీఫ్, జూలై 26: నంది పత్రిక**
జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశమందిరంలో ఆదివారం ఉమ్మడి జిల్లా చేనేత జౌళిశాఖ శాఖ ఆధ్వర్యంలో శ్రీ ప్రగడ కోటయ్య జయంతి ఉత్సవములు ఏలూరు జిల్లాలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టరు పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ పాల్గొన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర చేనేతరంగ పరిశ్రమ అభివృద్ధికి, చేనేత కార్మికులు సంక్షేమం కోసం విశేషంగా కృషిచేసిన ప్రగడ కోటయ్య జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. శ్రీ ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ఉత్తర్వులు జారీ చెయ్యడం శుభపరిణామం అన్నారు. 1952 మద్రాసు శాసనసభ ఎన్నికల్లో గుంటూరు జిల్లా చీరాల నియోజకవర్గం నుంచి పోటీచేసి ఎన్నిక అయ్యారు. రెండు పర్యాములు శాసనసభ్యులుగా పని చేశారు. 1974 నుండి 1980 వరకు శాసనమండలి సభ్యులుగా అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి, ప్రజలు మన్నలను పొందిన ప్రజా నాయకుడని అన్నారు. శాసనసభ ఉప సంఘాలతో సభ్యునిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డ్రైనేజీ బోర్డు మరియు జిల్లా నీటిపారుదల కమిటీ సభ్యునిగా, అనేక ఉపసంఘాలు సభ్యునిగా పనిచేసి అనేక సేవలందించారు. చేనేత వర్గాలు ప్రయోజనాలు కోసం రేపల్లెలో సత్యాగ్రహం చేపట్టారని, ఫలితంగా జైలుశిక్షను అనుభవించారని అన్నారు. కనుంగో కమిటీ సిఫార్సులకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమించి, చేనేత కార్మికులకు ప్రయోజనం కలిగించేందుకు సహకార సంఘాలు ఒక మార్గంగా నమ్మి అందరికీ అవగాహన, స్ఫూర్తిని కలిగించారని అన్నారు. చేనేతరంగంతో పాటు రైతులకు మేలుచేసే కార్యక్రమాలు చేశారని తెలిపారు. జిన్నింగు, స్పిన్నింగు, కాంపోజిట్ మిల్లులుపై ఆమూలాగ్రం అధ్యయనం చేశారని తెలిపారు. ఆయన హయాం లోనే ఆంధ్ర ప్రాంతంలో ఆనాడు 200 పైగా నూతన చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసి, అసంఘటితంగా ఉన్న చేనేత రంగం అభివృద్ధికి వారు నేసిన బట్టలకు గిట్టుబాటు ధర లభించడానికి కార్మికులు కష్టాలు కడతెర్చడానికి శ్రీ ప్రగడ కోటయ్య ఎంతగానో కృషిచేసారని అన్నారు. చీరాల వద్ద 17 వేల ఎకరాలకు పైగా బంజరు భూములను పేదలకు పంపిణీ చేసే విషయంలో, చీరాల సముద్ర తీరప్రాంతంలో సేద్యపునీటి సౌకర్యం కల్పించడంలో అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. చీరాల, నెల్లూరు, రాజమండ్రి పట్టణాలలో సహకార నూలు మిల్లులు ఏర్పాటు చెయ్యడంలో కోటయ్య కృషి విలువకట్టలేనిదని అన్నారు. భారత ప్రభుత్వ చేనేత రంగ ప్రతినిధిగా శ్రీలంక, బ్రిటన్, చైనా, హాంకాంగు తదితర దేశాలు సందర్శించి, చేనేత రంగానికి, చేనేత కార్మికులు కోసం తనజీవితం అంకితం చేశారని అన్నారు. చేనేత రంగం అభివృద్ధికి ఆయన చూపిన అంకితభావం, నాయకత్వం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి యల్.దేవకీ దేవి, ఉమ్మడి జిల్లా చేనేత జౌళిశాఖ శాఖ డెవలప్మెంటు అధికారి బి.హనుమంత రావు, జిల్లా కలెక్టరేటు ఏవో యన్.వి. నాంచారయ్య, జిల్లా కలెక్టరేటు, వివిధ శాఖలు ఉద్యోగులు, చేనేత కార్మిక నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమి రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి. ఎంపీ ఈటల రాజేందర్.



తివోలి గార్డెన్స్ లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 136వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర అధ్యకులుఎన్. రామచందర్ రావు,బిజెపి మాజీ సైనికుల విభాగం సభ్యులతో కలిసి వీక్షించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూదేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు.కార్గిల్ యుద్ధంలో మాతృభూమి రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన వీరజవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ సెల్యూట్ చేశారు. సైనికులు ఏ ఆశయం కోసమైతే ప్రాణత్యాగం చేశారో, ఆ ఆశయాలను ప్రతి ఒక్కరూ గుండెల్లో నింపుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మాతృభూమి రక్షణ కోసం సైనికులు చేస్తున్న త్యాగాలు మాటల్లో చెప్పలేనివి, వెలకట్టలేనివి. దేశ సరిహద్దుల్లో అహర్నిశలు శ్రమిస్తున్న సైనికులందరికీ భారతావని శతకోటి వందనాలు సమర్పిస్తోంది. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, సైనికులకు వారి కుటుంబాలకు భారత జాతి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు చివరగా భారత్ మాతాకీ జై నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.

## కేఎంఐటిలో ధన్వంతరి అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల.

కేఎంఐటీలో నిర్వహించిన ధన్వంతరి అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
డాక్టర్లు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడే మహోన్నతమైన సేవ చేస్తున్నారు. కార్పొరేట్ ఆసుపత్రులు వచ్చిన తర్వాత వైద్య రంగంలో డబ్బు గురించిన చర్చలు పెరిగినప్పటికీ, ఇప్పటికీ ఎంతోమంది వైద్యులు అతి తక్కువ పారితోషికంతో జీవితాంతం ప్రజా సేవనే ధ్యేయంగా కొనసాగిస్తున్నారు.
కరోనా మహమ్మారి సమయంలో, నేను ఆరోగ్య మంత్రిగా ఉన్నప్పుడు, సమాజమంతా భయాందోళనలకు గురైన పరిస్థితుల్లో తమ కుటుంబాలను సైతం పక్కనపెట్టి ప్రజలకు ధైర్యం చెప్పి, చికిత్స అందించి లక్షలాది మంది ప్రాణాలను కాపాడిన వైద్యుల సేవలను ప్రత్యక్షంగా చూశాను.
అలాంటి గొప్ప వైద్యులను ధన్వంతరి అవార్డులతో సత్కరించడం ఎంతో అభినందనీయం. ఈ అవార్డులు వైద్యుల్లో మరింత సేవా స్ఫూర్తిని నింపి, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇంకా ఎక్కువ అంకితభావంతో పనిచేసేలా ప్రేరణ కలిగిస్తాయని ఆశిస్తున్నాను.



## శ్రీరాంసాగర్ జలాశయంలో విషాదం..

నిజామాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్ పీ) బ్యాక్‌వాటర్‌లో ఈతకు వెళ్లిన నలుగురు యువకులు నీట మునిగి మృతి చెందారు. వీరితో పాటు వెళ్లిన మరో యువకుడు సురక్షితంగా ఒడ్డుకు చేరుకోవడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే, ముప్కాల్ సమీపంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వెనుక జలాల్లోకి ఐదుగురు యువకులు ఆదివారం సాయంత్రం ఈతకు వెళ్లారు. నీటి లోతును అంచనా వేయలేకపోవడంతో నలుగురు గల్లంతయ్యారు. వారిలో ఒకరు ప్రాణాలతో బయటపడి ఒడ్డుకు చేరుకున్నారు. అతని సమాచారంతో స్థానికులు వెంటనే స్పందించి గాలింపు చేపట్టారు. కొద్దిసేపటికే నలుగురి మృతదేహాలను స్థానికులు వెలికితీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. మృతుల్లో ముగ్గురు నిజామాబాద్ పట్టణానికి చెందిన వారిగా ప్రాథమికంగా గుర్తించారు.

# రాష్ట్ర క్రీడలతో జర్నలిస్టులకు ఆరోగ్య రక్షణ





## -ఏపీజెఎస్ఏ కప్ విజేత తెలంగాణా
## -రన్నర్ అప్ కడప జట్టు

**విజయవాడ, బ్యూరో చీఫ్ జులై 26: నంది పత్రిక** విధి నిర్వహణలో నిత్యం వత్తిడిని ఎదుర్కొనే జర్నలిస్టులకు క్రీడలు ఆరోగ్య రక్షణ కల్పిస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ లయోలా విద్యా సంస్థల గ్రౌండ్స్ లో రెండు రోజుల పాటు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం సాయంత్రం ముగిసింది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాల జట్లతో పాటు తెలంగాణ జట్టు కూడా పాల్గొన్న ఈ పోటీలో తెలంగాణా, కడప జట్ల మధ్య ఆదివారం సాయంత్రం ఫైనల్ పోటీ జరిగింది. ఉత్కంఠభరితంగా జరిగిన ఈ పోటీలో తెలంగాణా జట్టు విజేతగా నిలిచింది. కడప రన్నర్ అప్ గా నిలిచింది. విజేతలకు జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోళ్ళ సతీష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్, విజయవాడ వెలగలేటి భార్గవ రాయుడు, బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు ఉపద్రష్ట నాగార్జున బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు తలారి నాగలింగస్వామి, సురేంద్ర, వనిత శ్రీనివాస్, పిట్టం నాగవర్ధన్ రెడ్డి, ఓబుళంపల్లి రామకృష్ణ, రెడ్డప్ప, పీతల అప్పాజీ, వి. రవికుమార్, ఎస్. కె. మున్ని, శ్రీకాంత్, సురేంద్ర, తెలంగాణా అసోసియేషన్ నాయకులు మానుకొండ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.వెలగలేటి భార్గవ రాయుడు, బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు ఉపద్రష్ట నాగార్జున బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు తలారి నాగలింగస్వామి, సురేంద్ర, వనిత శ్రీనివాస్, పిట్టం నాగవర్ధన్ రెడ్డి, ఓబుళంపల్లి రామకృష్ణ, రెడ్డప్ప, పీతల అప్పాజీ, వి. రవికుమార్, ఎస్. కె. మున్ని, శ్రీకాంత్, సురేంద్ర, తెలంగాణా అసోసియేషన్ నాయకులు మానుకొండ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# సామాజికవిపత్తులతో సంఘర్షణేనారచన!

జూపాక సుభద్ర సాహిత్యంలో చండాలిక! మారుమూల గ్రామం నుంచి తెలుగు సాహిత్యంలోకి దూసుకొచ్చిన పల్లె చుక్క. సంపద్వంతమైన తెలంగాణ జీవభాషతో తెలుగు సారస్వతానికి సొగసులద్దిన విద్యుత్తేజం. మెరుపుల ముక్కు పుల్లలు పోగొట్టుకున్న అవ్వల, అక్కల, బిడ్డెల నేలలో నిత్య సాంస్కృతికాన్వేషి. చరిత్ర యాదుల భద్రాక్షరి. తెలుగు సాహిత్యంలో కడ మనుషుల జీవన సౌందర్యాలను గునుగుపూలై పూసిన తెలంగాణి. అట్టడుగు నుంచి అధికారి దాకా ఎదిగిన తన ఆత్మకథనమ్ 'గునుగుపూలు' విడుదలైన సందర్భంగా ఆమెతో సంభాషణ. నాకు అక్షర జ్ఞానం అందిన కాన్నుంచి ఎటు చూసినా, ఏమి చదివినా మాది గాని భాషలో, మావి కాని జీవితాలు కవిత్వంగా, కథలుగా, నవల్లుగా, నాటకాలుగా, నాట్యాలుగా, గాత్రాలుగా, మా చుట్టూతా ఆవరించి వున్నయి. సమాజంలో చూస్తే, శ్రామిక జాతులు బహుళంగా ఉన్నాయి, కొన్ని విశ్రాంతి జాతులున్నాయి. సమాజంలో నానాజాతి సమూహాలున్నా విశ్రాంతి జాతుల చరిత్రలు, సాహిత్యాలు, కళలు, వారి ఆచార సంప్రదాయాలనే తిప్పించి, మల్లిచ్చి వాటినే సాహిత్యాలు, కళలు, చరిత్రలుగా చెబుతున్నాయి, రాస్తున్నాయి, ప్రచారం చేస్తున్నాయి. ఆ విశ్రాంతి జాతులు ఎంతగా మాయ చేస్తున్నారంటే, మా సాహిత్యాలు, కళలు, చరిత్రల నుంచి మేము పరాయీకరణ చెందేట్టుగా. శ్రమజాతుల్లో కూడా అట్టడుగు, అంటరాని జాతులు ఎట్లా బతికినయి? వారి ఆచార సంప్రదాయాలు, పుట్టుకలు, పురుల్లు, మందు మాకులు, పెండ్లి పేరంటాలు, ఆటలు, పని పాటలు.... ఇవేవీ 'మెయిన్ స్ట్రీమ్ చరిత్ర' చెంపకానలే. సాహిత్యాల సరసకు చేరలే. ఈ దేశంలో నేనెవరినీ...? నేను నడిచొచ్చిన దారుల్ని, యెదిగొచ్చిన యెన్నెలని, సాహితీ లోకానికి బొమ్మకట్టి పటమేసిన నా ఆత్మకథనమే 'గునుగుపూలు'.

**మీ సాహిత్యంలో అట్టడుగు కుల, జెండర్ జీవితాలకు కనిపించే ప్రాధ్యాన్యతకు నేపథ్యం?**

నా జీవితం సాహిత్యం వేరువేరు కావు. నా సాహిత్యానికి నా అనుభవాలే ప్రమాణం. ఎనుకటి ఏడు తరాల్లో, ముందు మూడు తరాల్లో బూములు, చదువులు, ఉద్యోగాలు, బతుకు దెరువు లేని, అంటరాని, ఎట్టి మాదిగ మహిళను. కుండలు, దొంతులు, బోకెలు, సిప్పలు దప్పా, కన్ను బొడుసుకున్నా, కాయితమ్ముక్క కనబడని యిలవరసలున్న ఇల్లు మాది. నా ఎండా కాలం నీటి బుడగ లాంటి చదువుకు, ఏ సన్నగాలి సకిలించినా, మటాష్. నా చదువు ఆగకుండా, ఆఖరి దాకా సాగడం అద్భుతమే. నా పూర్తి జీవితం ఉద్యమాల్లోనే అమరత్వం అనుకుంటే, ప్రభుత్వ పాలనా వ్యవస్థలు నడిపే ఆఫీసరమ్మ నైతానని, వీటన్నింటి కంటే, కవయిత్రిని, రచయిత్రినవుతానని అవ్వ తోడు ఏనాడూ కలగనని కత. భారత సామాజిక ఉత్పత్తి రంగంలో శ్రమశక్తిగా వున్నదంతా బహుజన కులాల మహిళలే. రోడ్లు ఊడ్చే మునిసిపల్ వర్కర్స్, కక్కోసులు కడిగే సఫాయి కార్మికులు, ఇండ్లల్లో పని మనుషులు, కులం పేరుతో లైంగిక వెట్టికి గురయ్యే జోగినీలు, వ్యవసాయ కూలీలు, అడ్డా కూలీలు, తట్టలు మోసే లేబర్ పనోళ్ళు, మట్టి పనోల్లు, అసంఘటిత రంగాల్లో గౌరవం, ఆర్థిక విలువ లేని హీన రూపాలుగా చూడబడుతున్న శ్రమల్లో, మార్జినలైజ్ చేయబడిన మహిళలు నా రచనా వస్తువులు. నా జీవితం చుట్టూ కుల, జెండర్ వివక్షలు, అణచివేతలను ప్రతిఘటిస్తున్న పరిస్థితులు, మనుషులే నా సాహిత్య వస్తువులయ్యాయి.

**రచయిత్రిగా ఎదిగే క్రమంలో ఏమైనా అవాంతరాలు?**

జీవితంలో నిరాటంకంగా చదివినాను, ఉన్నతోద్యోగిగా ఎదిగినాను, రచయిత్రిగా నిలబడినానంటే, ఇదంతా నా ఒక్కదాని వల్లే జరగలేదు, చాలామంది నా వెనుక నిలబడ్డారు. వాళ్లంతా నాకు సదా యాదులు. కులం, జెండర్ నిరంతర వివక్షలు, అణచివేతలు నాకు మానని గాయాలు. ఆ గాయాల అనుభవాలను చెప్పుకోవడం, రాతల్లో వ్యక్తం కానివ్వడం, ఈ దేశంలో అంత సులువు కాదు. తెలుగు సాహిత్య చరిత్రలో మాదిగ మహిళ అస్తిత్వ గొంతు బలంగా కనిపించదు. నేను ఉద్యోగినైనపుడు, దళిత ఉద్యోగినని నా సర్టిఫికెట్ పత్రాల వల్ల తెలిసినా ఉద్యోగ సమాజం ఆ విషయాన్ని బాహ్యంగా ప్రస్తావించదు కానీ, సాహిత్య సమాజం మాత్రం 'దళిత రచయిత్రి'నని నా సామాజిక పరిధిని తగ్గిస్తుంది! ప్రపంచ రచనా ప్రస్థానంలో నేనూ, నా అస్తిత్వం లేదనే వేదన చాలా కుంగదీస్తుంది. సామాజిక ధర్మాగ్రహం తెప్పిస్తుంది.

నోటి సాహిత్యమే గాని, రాత సాహిత్యానికి వందల మైళ్ళ దూరంగా వున్న జాంబవ సమాజం నుంచి వచ్చిన రచయిత్రిని. అందుబాటులో వున్న సాహిత్యాన్ని చదవడమే గాక, నేను అధ్యయనంలో మునగడానికి ఎన్నెన్నో అసాధారణ పరిస్థితులు పురికొల్పినయి. సాహిత్యమంటే, ప్రయోజనాలంటే ఏమిటో తెలియని అవస్థ! నిజానికి అధ్యయనాన్ని మించి నేనెవరిని? నా సామాజిక జెండర్ స్థితి ఏమిటి? అనే వాస్తవిక అనుభవాలే నాకు ప్రశ్నించేటట్లు నేర్పినయి. సామాజిక విపత్తులతో సంఘర్షణలే నా రచనలు. వీటిని మెచ్చుకొని, మెడల మీద వేసుకుని, ప్రోత్సహించిన పత్రికలు లేకుండె. బాగా లేవనీ, నాసిరకం రచనలనీ, అర్థం కాని భాషనీ అచ్చుకు నిరాకరించిన, నిరుత్సాహపరిచిన నీరసాలే చాలా కాలమ్ వెంబడించినయి. తర్వాత్తర్వాత నా రచనలకు దొరికిన ప్రోత్సాహాలు మర్చిపోలేనివి. ప్రత్యేకంగా తెలంగాణ తెలుగులో రాసే మీ రచనల్లో భాషా సమస్యలు?చాలామంది "మీ భాష మార్చండి, చదువుకున్నారు కదా, చదువుకున్న భాషలో రాయండి. మీ తెలంగాణ అర్థం కావట్లేదు. మీ సాహిత్యం విస్తృతంగా అందరికీ అందాలంటే, తెలంగాణ మాండలికంలో కన్నా, మెయిన్ స్ట్రీమ్ తెలుగులో రాయండి" అనేవారు. భాష, బతుకు వేరు వేరు ఉండవు. పాలేరు భూస్వామి భాష మాట్లాడగలడా? అటెండర్‌కు ఆఫీసరు భాష అంటుతుందా? బాంచ భాష, బాసు భాష జమీన్ ఆస్మాన్ ఫరకు! భాషకు కులం, మతం, ప్రాంతం, జెండర్, చిన్న, పెద్ద, ధనిక, పేద ఉంటాయి. బూతులు ఉన్నాయని, అర్థం కావని, మా రచనలను చీకటి చేసింది ఆంధ్ర ఆధిపత్య మెయిన్‌స్ట్రీమ్ సాహిత్యం. ఆశ్చర్యమేంటంటే, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నంక తెలంగాణ శిష్టులు "మీ పల్లె భాషని మార్చుకోండి ఎవరికర్తమైతది? శిష్ట తెలంగాణ వ్యవహారికం రాయండి" శిష్టభాష అనడంలోనే కులం ఉంది. ఇప్పుడు గూగుల్, ఏఐ టెక్నాలజీలు వచ్చాక కూడా భాష మీద కులమే అధిపత్యం చేస్తున్నది. 'చెప్పు' అని అడిగితే పాదరక్ష అని జవాబిస్తది ఏఐ. తెలంగాణ మాండలిక పదాలు గూగుల్, ఏఐ లలో ఉండకపోవడం కూడా మా భాష మీద జరుగుతున్న కులవివక్షే! మా తెలంగాణ మట్టి భాషని ఒకవైపు ఆధిపత్య భాషా సంస్కృతులు అడ్డుకుంటుంటే, ఇప్పుడు టెక్నాలజీ అడ్డుకుంటున్నది. భాషా వివక్ష చావలేదు. ఆ వివక్ష డిజిటలైజ్ అయింది. మొదటి కథ 'శుద్ధి చెయ్యాలె' నుంచీ, ఇప్పుడు 'గునుగుపూలు' ఆత్మకథనమ్ వరకూ సాగిన మీ సాహిత్య ప్రస్థానం గురించి? ప్రభుత్వ కళాశాలలో పాఠాలు చెబుతున్న కాలంలో, నా కులమేమిటో తెలిసి అద్దింటి యజమాని, నా సామాన్లు బైట పడేయించిన అవమానం నన్ను తీవ్రంగా గాయపరిచిన కథే 'శుద్ధి చెయ్యాలె'. పైటలు తగలేయాలనీ నినదిస్తుంటే, శ్రమ మహిళలకు కొంగు బొచ్చె మీద కావలి వుండదని అది సర్వ శ్రమలు చేస్తుందనీ, దప్పు తయారీలో మాదిగ మహిళ లున్నా దాన్ని వాయించే కాడ నిషేధాలున్న కవిత్వమే 'అయ్యయ్యో దమ్మక్క' సంపుటి. మా జీవితాలను బయటివారు రాసే కంటే, ఎవరి గాయాల లోతులను వారు రచనల ద్వారా వ్యక్తం చేయడమే సరైనదని అంబేద్కర్ ఉద్యమాల ద్వారా వచ్చిన చైతన్యంతో, నా స్వీయ అనుభవాలు, నా చుట్టూత అల్లుకున్న అట్టడుగు మనుషుల జీవితానుభవాలతో వచ్చిందే 'రాయక్క మాన్యెం' (కథల సంపుటి). ఇంకా 'చరిత్రల్ని చెరిగిపోస్తూ..' (సాహిత్య విమర్శ వ్యాసాల సంపుటి), 'రిజర్వేషన్ బోగి' (కథల సంపుటి), 'తెలంగాణి' (కవిత్వ సంపుటి) లను వెలువరించాను. 'మాక్క ముక్కుపుల్ల గీన్నె పోయింది' (120 కాలిక వ్యాసాలు), 'పంచాయితీరాజ్‌లో దళిత మహిళలు' (కథలు), 'ఒక్కొక్క పువ్వేసి...' (బహుజన మహిళా చరిత్రల కాలిక వ్యాసాలు)... నా యీ రచనలన్నీ అణగారిన జెండర్లు ఆధిపత్యకుల వ్యవస్థలతో జరిపిన సంఘర్షణలు, సంభాషణలు, సవాళ్లు. ఇక నేను తిరిగి, పెరిగిన నేల నెలవుల్ల చీకట్లు, వానలు, బురద, ముండ్లు, రాళ్ళు రప్పలు, అగడ్తలు దాటి వచ్చిన దారులు; నా సమాజం ఎదుర్కొంటున్న సంకుటాల నుంచి, సెప్పుల్లేని సెమట అడుగుల నుంచి చదువులతో ఎదిగి, సెక్రటేరియట్‌లో కొలువుల అందలాలు; నడిచొచ్చిన నా కాలాన్ని, ప్రాంతాన్ని, సామాజిక, జెండర్ అక్షరీకరించిన బతుకు చిత్రాలు నా 'గునుగుపూలు'. అమాసలు పున్నాలు కలిసి ఆడుకున్న ఆటల్ని, ఆపదల్ని తవ్విపోసుకున్న తంగేళ్లు నా ఆత్మకథనం 'గునుగు పూలు'. ఏరులు ఎదురెక్కిన ఎడ్డి కాలాన్ని తొలుసుకున్న తొవ్వలు నా 'గునుగు పూలు' ఆత్మకథనాలు. వీటి కొనసాగింపుల కొసలు మిగిలే వున్నయి.

# పక్షుల పాటల్లోని రహస్యం ఇదే.. భాషను డీకోడ్ చేసిన శాస్త్రవేత్తలు!

ప్రపంచవ్యాప్తంగా మనం వినే పక్షుల కిలకిలరావాలు, మధురమైన పాటలు ఎంత వైవిధ్యంగా ఉన్నా, అవన్నీ కేవలం ఎనిమిది ప్రాథమిక శబ్దాలతోనే నిర్మితమయ్యాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. భాషలోని అక్షరాల మాదిరిగా ఈ 8 శబ్దాలను విభిన్న రీతుల్లో కలపడం ద్వారా పక్షులు తమ జాతికి ప్రత్యేకమైన పాటలను సృష్టిస్తున్నాయని 'సైన్స్' జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం వెల్లడించింది.ఫ్రాన్స్‌కు చెందిన సెయింట్-ఎటియెన్, మాంట్‌పెల్లియర్ యూనివర్సిటీల పరిశోధకులు క్వెంటిన్ బాకెలే నేతృత్వంలో ఈ అధ్యయనం జరిగింది. ఇందుకోసం వారు ప్రపంచవ్యాప్తంగా సుమారు 3,000 జాతులకు చెందిన 1,16,000కు పైగా పక్షి పాటల రికార్డింగులను విశ్లేషించారు. మెషీన్ లెర్నింగ్ టెక్నాలజీ సహాయంతో ఈ శబ్దాలలోని సూక్ష్మమైన నమూనాలను గుర్తించి, వాటిని ఎనిమిది ప్రాథమిక రకాలుగా వర్గీకరించారు. వీటిలో నెమ్మదైన, వేగవంతమైన ట్రిల్స్, విజిల్స్ వంటివి ఉన్నాయి.సగటున,

ప్రతి జాతి పక్షి తన పాటలో ఈ ఎనిమిదింటిలో ఐదు శబ్దాలను ఉపయోగిస్తున్నట్లు తేలింది. ఈ శబ్దాల వినియోగం పక్షులు నివసించే పర్యావరణం, వాటి పరిణామక్రమంపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, దట్టమైన ఉష్ణమండల అడవుల్లో శబ్ద తరంగాలు సులభంగా ప్రయాణించవు కాబట్టి, అక్కడి పక్షులు సరళమైన శబ్దాలను వాడతాయి. అదే సమశీతోష్ణ ప్రాంతాలలో, జతను ఆకర్షించడానికి సంక్లిష్టమైన శబ్దాలు ఎక్కువగా వినిపిస్తాయి.

పక్షుల శరీర పరిమాణం, ముక్కు ఆకారం, సామాజిక జీవనం కూడా ఈ శబ్దాల ఎంపికను ప్రభావితం చేస్తాయని పరిశోధకులు తెలిపారు. సాంప్రదాయ పద్ధతులతో గుర్తించలేని ప్రకృతి రహస్యాలను భారీ డేటా, కృత్రిమ మేధస్సు (ఏఐ) సహాయంతో ఎలా ఛేదించవచ్చో ఈ పరిశోధన నిరూపించింది. జంతువుల మధ్య సమాచార మార్పిడిని అర్థం చేసుకోవడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని నిపుణులు ప్రశంసిస్తున్నారు.

# శిల్పంతోనే కవిత అజరామరం

తెలుగు సాహిత్య చరిత్రలో వచన కవితా ఆవిర్భావం ఒక చారిత్రక అవసరం. ఛందస్సుల సంకెళ్ళను తెంచుకుని, సామాన్యుడి భాషలో, ఆధునిక భావాలను ప్రకటించే సాధనంగా ఇది రూపుదిద్దుకుంది. అయితే ఛందస్సు లేనంత మాత్రాన వచన కవితకు నియమాలు లేవని భావించలేం. పద్యానికి గణాలు ఎలాగో, వచన కవితకు 'శిల్పం' అలా ప్రాణాధారం. వస్తువు ఎంత గొప్పదైనప్పటికీ, సరైన శిల్పం తోడు కాకపోతే కేవలం వార్తగానో, నినాదంగానో మిగిలిపోతుంది. కవిత్వానికి కళాత్మకతను, గాఢతను, సార్వకాలికతను చేకూర్చేది శిల్పమే.కవిత్వంలో శిల్పం అంటే 'అభివ్యక్తి నైపుణ్యం'. ఒక వస్తువును కవిత్వంగా మలిచే క్రమంలో కవి అనుసరించే పద్ధతి, పదాల ఎంపిక, భావాల అమరిక – వీటన్నింటి కలయికే శిల్పం. ఆంగ్లంలో దీన్ని 'క్రాఫ్ట్' లేదా 'టెక్నిక్' అని పిలుస్తారు. పాశ్చాత్య విమర్శకుడు ఎజ్రా పౌండ్ "కవిత్వం అనేది ఒక శక్తివంతమైన భాషా ప్రయోగం" అంటాడు (ఞాశీవ్ౌతీఎ ఱం శ్రీఖఅస్త్రఖుస్త్రవ ఎష్టుతీస్త్రవం ఎఖ్ష్ట్ర ఎఖుఅఅస్త్ర శ్ ష్ట్రవ బ్ఏశీర్ ఎవస్త్రతీవవ). ఆ శక్తిని ప్రసాదించేది శిల్పమే. వచన కవితా శిల్పంలో అత్యంత ప్రధానమైన లక్షణం క్లుప్తత. గద్యంలో వివరణకు తావుంటుంది, కానీ కవిత్వంలో సూచన మాత్రమే ఉండాలి. ఒక పెద్ద వృక్షాన్ని విత్తనంలో దాచినట్లుగా, ఒక భారీ అనుభూతిని ఒక చిన్న వాక్యంలో ఇమడ్చడమే క్లుప్తతలోని పరమార్థం. అనవసరమైన విశేషణాలను, వ్యర్థ పదాలను తొలగించినప్పుడే కవితకు పదును వస్తుంది. ఈ పదునే పాఠకుడి హృదయం లోకి చొచ్చుకుపోతుంది. క్లుప్తతతో పాటు కవితకు ఉండాల్సిన మరో లక్షణం గుప్తత. ప్రతి విషయాన్ని అరటిపండు వలిచి పెట్టినట్లు చెప్పేస్తే అది వ్యాసమవుతుంది. కవిత్వం ఎప్పుడూ కొంత రహస్యాన్ని తనలో దాచుకోవాలి. "కప్పి చెప్పేది కవిత్వం, విప్పి చెప్పేది విమర్శ" అంటారు సినారె. కవిత్వానికి ఆప్తత అనేది ఒక ఆత్మ వంటిది. కవి చెప్పే మాట పాఠకుడికి పరాయిదిగా అనిపించకూడదు. తన ఇంట్లో జరిగిన సంఘటనలాగో, తన గుండెల్లో మెదిలిన ఆవేదనలాగో అది అనిపించాలి. ఈ ఆప్తత సాధించాలంటే కవి వాడే భాష పాఠకుడికి సన్నిహితంగా ఉండాలి. సామాన్యుడి గొంతుకను పట్టుకోవాలి. అదే సమయంలో, కవిత్వంలో 'వక్రత' కూడా అవసరమే. లోకంలో అందరూ చూసే వస్తువునే కవి చూస్తాడు, కానీ అందరూ చూసే విధంగా కాకుండా ఒక భిన్నమైన కోణంలో దాన్ని ప్రదర్శిస్తాడు. సూటిగా చెప్పే మాట కంటే, వంకరగా లేదా వ్యంగ్యంగా చెప్పే మాట కవిత్వంలో ఎక్కువ గాఢతను కలిగి ఉంటుంది. కుంతకుడు చెప్పినట్లు "వక్రోక్తిః కావ్య జీవితం". వచన కవితా శిల్ప నిర్వహణలో కవికి ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసము అనే మూడు శక్తులు ఆయుధాలుగా పనిచేస్తాయి. ప్రాచీన ఆలంకారికులు వీటిని కావ్య హేతువులుగా పేర్కొన్నారు. ప్రతిభ అనేది కవికి సహజంగా ఉండే సృజనాత్మక దృష్టి. వ్యుత్పత్తి అంటే లోకజ్ఞానం, అధ్యయనం ద్వారా లభించే పాండిత్యం. అభ్యాసం అంటే నిరంతర సాధన. ఒక అద్భుతమైన కవిత ఒక్క రోజులో పుట్టదు. అనేకమార్లు రాసి, సరిదిద్దుకుని, అనవసరమైన భాగాలను తొలగించి మెరుగులు దిద్దడం ద్వారానే శిల్పం రాణిస్తుంది. భాష అనేది కవిత్వానికి ప్రాథమిక పనిముట్టు. పదజాలం మీద పట్టు లేని కవి శిల్పాన్ని నిర్మించలేడు. శామ్యూల్ టేలర్ కోలరిడ్జ్ "కవిత్వం అంటే ఉత్తమ పదాలను ఉత్తమ క్రమంలో అమర్చడం" అని నిర్వచించారు (ఞాశీవ్ౌతీఎ: ష్ట్రవ ఎవర్ షశీతీం ఱఅ్ ష్ట్రవ ఎవర్ శీతీఎవతీ). తెలుగు భాషలో నుడికారాలు, జాతీయాలు, పలుకుబడులు వచన కవితకు ఒక గొప్ప బలాన్నిస్తాయి. మట్టి వాసన కలిగిన పదాలను, సామాన్యుల వాడుకలో ఉన్న విలక్షణమైన ప్రయోగాలను కవిత్వంలోకి ఆహ్వానించాలి. పదాల మధ్య ఉండే ఖాళీలు కూడా కవితా శిల్పంలో భాగమే. ఆ ఖాళీలే పాఠకుడికి ఆలోచించే సమయాన్ని ఇస్తాయి. అందుకే వచన కవితలో నిశ్శబ్ద శిల్పం కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలంకారాలు, ప్రతీకలు, పదచిత్రాలు వచన కవితా సౌధానికి సౌందర్య హేతువులు. ప్రాచీన కాలంలో ఉపమాలంకారం ప్రధానంగా ఉండేది, కానీ ఆధునిక కవిత్వంలో ప్రతీకల (ూఎఎశీశ్రీం) వాడకం పెరిగింది. ఇలియట్ వంటి కవులు ప్రతీకవాదానికి పెద్దపీట వేశారు. ఒక మూర్తమైన వస్తువు ద్వారా అమూర్తమైన భావనను వ్యక్తీకరించడమే ప్రతీక. ఇది కవితకు లోతును పెంచుతుంది. అలాగే పదచిత్రాలు (×ఝుస్త్రవతీఎ) కవిత్వానికి దృశ్యరూపాన్ని ఇస్తాయి. కేవలం రంగులు, రుచుల వర్ణనలే కాకుండా, మానసిక స్థితిగతులను ప్రతిబింబించే పదచిత్రాలను సృష్టించడం గొప్ప శిల్పం. నాటకీయత అనేది వచన కవితకు ప్రాణం పోస్తుంది. తిక్కన "ఉభయ కావ్య ప్రౌఢి" గురించి చెప్తూ నాటకీయత ప్రాధాన్యతను నాడే గుర్తించారు. ఆధునిక కవిత్వంలో సంభాషణా శైలిని ఉపయోగించడం, ఒక సమస్యను ఉద్రిక్తతతో కూడిన ముగింపు వైపు తీసుకెళ్లడం వంటివి నాటకీయ శిల్పంలో భాగాలు. ఇది పాఠకుడిని కవితలో లీనం చేయడమే గాక, కవితా వస్తువు పట్ల అతనికి ఒక స్పష్టమైన అవగాహనను కలిగిస్తుంది.తెలుగు వచన కవితా ప్రయాణంలో శిల్పం అనేక మార్పులకు లోనైంది. అభ్యుదయ కవిత్వంలో శ్రీశ్రీ శబ్ద వైవిధ్యం, నాద సౌందర్యంతో కూడిన శిల్పాన్ని ప్రవేశపెట్టారు. "మరో ప్రపంచం మరో ప్రపంచం" అన్న పిలుపులో ఒక ఉత్సాహం, ఒక లయ ఉంది. దిగంబర కవిత్వంలో భాష పచ్చిగా, ఆవేశపూరితంగా ఉండి ఒక కొత్త శిల్పాన్ని ఆవిష్కరించింది. విప్లవ కవిత్వం ప్రజల భాషను, జానపద లయలను స్వీకరించి శిల్పాన్ని విస్తృతం చేసింది. స్త్రీవాద, దళిత కవిత్వాల్లో అనుభవం నుండి పుట్టిన సత్యం ఒక శక్తివంతమైన శిల్పంగా రూపాంతరం చెందింది. వీరి కవిత్వంలో భాష కేవలం వ్యక్తీకరణ సాధనం కాదు, అది ఒక పోరాట పటిమను సంతరించుకుంది. జానపదుల పాటల్లో ఉండే లయ, ఎత్తుగడలు, ముగింపులు ఆధునిక కవులకు గొప్ప పాఠాలు నేర్పాయి. "ఉల్లాయాచీ–చొల్లాయాచీ/ పొద్దూ పొద్దూ ఒక చాయ/ పొద్దెక్కి ఒక చాయ/ పొద్దూపోయె చెల్లెమ్మా/పొన్న పూచాయ" వంటి వర్ణనల్లో ఉండే దృశ్యరూపక శిల్పం అమోఘం. మౌఖిక సాహిత్యంలో గాఢతను, సూటిదనాన్ని వచన కవితా శిల్పంలోకి అన్వయించుకోవడం వల్ల కవిత్వం మరింత జనరంజకమైంది. ప్రకృతిలోని వస్తువులను అత్యంత సున్నితంగా వర్ణించే జానపద శైలి, ఆధునిక కవుల పదచిత్రాలకు ప్రేరణనిచ్చింది. ఈ మట్టి వాసన కలిగిన శిల్పమే తెలుగు వచన కవితకు ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. కవి నిరంతరం శిల్పాన్ని మెరుగుపరుచుకోవాలి. టెక్నాలజీ, గ్లోబలైజేషన్ వంటి అంశాలు మన జీవితాలను ప్రభావితం చేస్తున్న వేళ, ఆ మార్పులను పట్టుకోవడానికి భాషను కూడా అంతే ఆధునికంగా మార్చుకోవాలి. శిల్పం నిర్జీవ చట్రం కాదు, అది నిరంతర జీవనది. కవి ఆ ప్రవాహంలో భాగమైనప్పుడే అతని కవిత్వం జీవం పోసుకుంటుంది. కేవలం మెదడుతో రాసే కవిత్వం శిల్పపరంగా బాగుండవచ్చు, కానీ అది హృదయాలను తాకదు. గుండె లోతుల్లోంచి పుట్టిన అనుభూతికి, మెదడుతో సానబెట్టిన శిల్పం తోడైనప్పుడే అది ఒక గొప్ప కవితగా అవతరిస్తుంది. భావానికీ, భాషకూ మధ్య ఉన్న సన్నని వంతెనను పటిష్టంగా నిర్మించడమే కవిత్వ శిల్పంలోని అంతిమ రహస్యం. ఈ రహస్యాన్ని పట్టుకున్న కవి పాఠకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడు.

# ఉత్తరాంధ్రకు వాయుగుండం ముప్పు.. తీర ప్రాంతాలకు హై అలర్ట్!

### నేడు ఒడిశా-పశ్చిమ బెంగాల్ మధ్య తీరం దాటే అవకాశం
### ఉత్తరాంధ్ర జిల్లాలకు భారీ వర్షాలు, బలమైన గాలుల హెచ్చరిక
### సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు ప్రభుత్వం సూచన
### తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల ప్రకటన

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది సోమవారం మధ్యాహ్నం లేదా సాయంత్రం లోపు ఒడిశాలోని పారాదీప్ – పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ద్వీపం మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (×వీఱ) వెల్లడించింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలోని తీరప్రాంత జిల్లాల యంత్రాంగాన్ని ప్రభుత్వం అప్రమత్తం చేసింది.వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని అధికారులు హెచ్చరించారు. సముద్రం తీవ్ర అల్లకల్లోలంగా ఉంటుందని, భారీగా అలలు ఎగిసిపడే ప్రమాదం ఉందని తెలిపారు. జులై 29 వరకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రానున్న 24 గంటల్లో ఇది మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారవచ్చని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ూూాఱణవీూ) అంచనా వేస్తోంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని ప్రభుత్వం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణం సాధారణ స్థితికి వచ్చేవరకు వేటను నిలిపివేయాలని స్పష్టం చేసింది. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల కింద ఉండకూడదని అధికారులు సూచించారు.



# ఘనంగా ‘ఇంద్రధనస్సు డే’ వేడుకలు





చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ హైస్కూల్ కిడ్స్ జోన్‌లో శనివారం ‘ఇంద్రధనస్సు డే’ (రెయిన్‌బో డే) వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ.. చిన్నతనంలోనే పిల్లలకు వివిధ రంగులపై అవగాహన కల్పించడం వల్ల వారిలో సృజనాత్మకత, మేధాశక్తి పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రంగుల్లో ఉండే పండ్లు, కూరగాయలు, దుస్తులను ప్రదర్శించి వాటి విశిష్టతను విద్యార్థులకు ఆసక్తికరంగా వివరించారు. ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా పిల్లలు రంగులను సులభంగా గుర్తిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ఉపాధ్యాయులు భార్గవి, స్వరూప, వనజ, పూజారెడ్డి, మౌనిక, కరుణ, ఇందిర, దివ్య రెడ్డి, ఎ. మౌనిక, శైలజ, మమత, వాణి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సరూప, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి.




ఆగస్టు 25న భువనగిరిలో నిర్వహించనున్న ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా మహాసభల సందర్భంగా ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ఏఐటీయూసీ దేశంలోని తొలి జాతీయ కార్మిక సంఘంగా 1920 అక్టోబర్ 31న ముంబైలో స్థాపించబడిందని తెలిపారు. స్వాతంత్ర్యోద్యమంలో కార్మిక వర్గాన్ని భాగస్వామ్యం చేయడంలో, కార్మిక హక్కుల పరిరక్షణలో ఏఐటీయూసీ చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు. జిల్లాలోని అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పుట్ట రమేష్ జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, ముంతాజ్ బేగం, పిన్నం జగన్, ముదిగొండ బసవయ్య, అల్లంపల్లి కృష్ణ, మాదుగుల స్వామి, కొత్త కృష్ణ, దంతూరి గ్యానేశ్వర్, రచ్చ మోహన్ దాస్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోసం ఎదురు చూడలేదు.. సృష్టించుకుటున్నారు



ఉద్యోగమే జీవితానికి ఆధారం అనే భావనతో నేటి యువతలో చాలామంది ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారు. ఉద్యోగంరాకపోతే నిరాశకు గురవుతున్న సంఘటనలు కూడా పెరుగుతున్నాయి. అయితే మునుగోడునియోజకవర్గంలో కొంతమంది చిన్న వాహనాన్నే దుకాణంగా మార్చుకుని బకెట్లు, బుట్టలు, ప్లాస్టిక్ సామగ్రి, గృహోపకరణాలు, పిల్లల ఆట వస్తువులు, నిత్యావసర వస్తువులను అందులో అమర్చుకుని ప్రతిరోజూ రెండు మూడు గ్రామాలు తిరుగుతూ ప్రజలకు అందుబాటులో విక్రయిస్తున్నారు. ఉదయం నుంచే ప్రజల ఇంటి వద్దకే నిత్యావసర వస్తువులు తీసుకెళ్లి విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. బండిపై సరుకులు సర్దుకుని గ్రామాల బాట పట్టే ఈ దంపతులు ఎండైనా, వానైనా వెనుకడుగు వేయరు. ఒక గ్రామంలో విక్రయాలు ముగించుకుని మరో గ్రామానికి వెళ్లడం వారి నిత్యకృత్యంగా మారింది. ఆ రోజు వచ్చిన ఆదాయంతోనే కుటుంబ అవసరాలను తీర్చుకుంటూ ఆత్మగౌరవంతో జీవనం సాగిస్తున్నారు. నెల జీతం లేదు... ఉద్యోగ భద్రత లేదు... అయినప్పటికీ తమ కష్టాన్నే నమ్ముకుని ఎవరిపైనా ఆధారపడకుండా జీవనం కొనసాగిస్తున్నారు. బండి పై కేవలం వస్తువులు విక్రయించే దుకాణం మాత్రమే కాదు... గ్రామీణ జీవనానికి చేరువైన ఒక చలించే సేవా కేంద్రంలా మారింది. మార్కెటు వెళ్లలేని వృద్ధులు, మహిళలు, గ్రామీణ కుటుంబాలకు ఇంటి వద్దకే అవసరమైన వస్తువులను అందిస్తూ వారి అవసరాలను తీర్చుతున్నారు. వ్యాపారంతో పాటు ప్రజలకు సౌకర్యాన్ని కల్పించడం ద్వారా స్వయం ఉపాధి కూడా సమాజానికి ఉపయోగపడే మార్గమేనని వారు చాటుతున్నారు. నేటి పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా, ఉన్న అవకాశాలను గుర్తించి వాటినే ఉపాధిగా మలుచుకుంటే జీవితం గౌరవప్రదంగా సాగుతుందనే సందేశాన్ని తెలియజేస్తున్నారు. పని చిన్నదా, పెద్దదా అనేది కాదు... నిజాయితీగా శ్రమించి కుటుంబాన్ని పోషించడం గొప్ప విషయం. కష్టాన్ని పెట్టుబడిగా, ఆత్మగౌరవాన్ని అసలైన సంపదగా భావించిన ఈ దంపతుల జీవితం నేటి యువతకు ఒక స్ఫూర్తిదాయకమైన పాఠం. చేతిలో పని ఉంటే జీవితంలో ఆశ ఉంటుంది... అవకాశాలు రావాలని ఎదురుచూడడం కంటే అవకాశాలను మనమే సృష్టించు కోవాలనే సందేశాన్ని వారి జీవన ప్రయాణం ప్రతి రోజూ గ్రామాల వీధుల్లో వినిపిస్తోంది.

# వరస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న రైతాంగం



నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాలలోని ట్రాన్స్ ఫార్మర్లను టార్గెట్ చేస్తూ వరుస చోరీలకు పాల్పడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పాత నేరేడుచర్ల, జానలదిన్నె గ్రామ పంచాయతీ పరిధిలో గత 15 రోజుల్లో గుర్తు తెలియని వ్యక్తులు 25 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లలోని బుష్ లు, కాపర్ వైరుతో పాటు తదితర సామాగ్రిని చోరీ చేస్తున్నారు. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభ మైనప్పటికి ఎల్ నినో ప్రభావం, వర్షాభావం కారణంగా సగు సంక్షోభం లో ఉంది. కాని కొంత మంది బోర్లు, బావుల క్రింద సాగు చేసుకునే రైతులకు ట్రాన్స్ ఫార్మర్లను టారెట్ చేస్తూ దొంగతనాలు చేస్తుండడంతో వారిని కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ట్రాన్స్ ఫార్మర్ల సామాగ్రి చోరీ జరిగినప్పుడల్లా రూ. 5 వేలు ఖర్చు వస్తుందని, ఇక అయిల్ అయితే రూ. 10వేలు దాటుతుందన్నారు. గత 15 రోజుల్లో దాదాపు 25 ట్రాన్స్ ఫార్మర్లలో పరికరాలు చోరీకి గురైనట్లు తెలిపారు. బోర్లు, బావులను నమ్ముకొని నారు పోసుకుంటే ఈ చోరీల కారణంగా విద్యుత్ నిలిచిపోయి నారుమళ్లు ఎండిపోతున్నాయి. పోలీసులు స్పందించి వెంటనే దొంగలను పట్టుకోవడంతోపాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# ఉప్పలమ్మ గుడి అభివృద్ధి కమిటీ ఎన్నిక.



పట్టణంలోని 28 వార్డులో మీనా నగర్ కాలనీలో గల ఉప్పలమ్మ గుడి బోనాల పండుగ నిర్వహణకై శనివారం 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం బోనాల నిర్వహణకు కమిటీ ఎన్నుకున్నారు. ఆగష్టు 2వ తేదీ, ఆదివారం రోజున బోనాలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి ని కలిసి బోనాల పండుగకు మున్సిపల్ తరపున తగు ఏర్పాట్లు చేయాలనివినతిపత్రం అందజేశారు. బోనాల నిర్వహణకు ఏర్పాటుకై 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ ని గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకొన్న కమీటిలో కార్యనిర్వాహక అధ్యక్షుడుగా బండారు బాలరాజు, ఉపాధ్యక్షులుగా దొంత లక్ష్మణ్, తాంగేళ్లపల్లి లక్ష్మణాచారి, పెండెం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పాదరాజు సునీల్, కోశాధికారిగా కుసుమ సాయితేజ, కార్యదర్శులుగా కరిపే సురేష్, నానంచర్ల శివ, హిరేకార్ నాగరాజు, రూపేష్ సాహు, హీరేకార్ అమర్, సూదగాని భగత్ చంద్ర, వడిచెర్ల ప్రదీప్, మామిడి పరమేష్, కర్ర సతీష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కౌన్సిలర్ రత్నపురం బలరాం, బీజేపీ నాయకులు సుర్వి శ్రీనివాస్, రత్నపురం శ్రీశైలం, ఎల్లేటి శివారెడ్డి, వినోద్, సుర్వి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అంతా ఐక్యంగా ఉండాలి.



ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ ఆహ్వానం మేరకు వారి నివాసంలో వైశ్య ప్రముఖులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యుల అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఐ వి ఎఫ్ లో సభ్యత్వం తీసుకొని బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యర్ర చంద్రశేఖర్,యర్ర వశిష్ట,ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, నాగభూషణరావు, నరేష్ గుప్తా, ప్రవీణ్ గుప్తా, సురేష్ గుప్తా, వంగవీటి శ్రీను, గరణే శ్రీధర్, కందిబండ వెంకటేశ్వరరావు, చారుగండ్ల రాజశేఖర్, యాదా శ్రీను,యాదా బ్రహ్మం, బెలిదే అశోక్, హనుమంతరావు, బ్రహ్మం, ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# కరపత్ర ఆవిష్కరణ



ఆలేరు సాయిబాబా ఆలయంలో ఈనెల 29న జరిగే గురు పౌర్ణమి ఉత్సవ కరపత్ర ఆవిష్కరణ జరిగింది. 108 కళాశాలతో సాయిబాబాకు గురు పౌర్ణిమ సందర్భంగా ప్రత్యేక అభిషేకం , గణపతి హోమం, పల్లకి సేవ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ట్రస్ట్ చైర్మన్ బొట్ల పరమేశ్వర్, వైస్ చైర్మన్ సముద్రాల సత్యం, కామిటికార్ అశోక్, కోశాధికారి మురారి శెట్టి రాజేశ్వర్,ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్ ఐడియా, సహాయ కార్యదర్శులు అయిత వెంకటేశ్వర్లు సీత నవీన్, చొల్లేటి ప్రకాష్,మురారిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి: వైవి.



కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో జరిగిన నూతన ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. అవలంబిస్తున్న విధానాల ఫలితంగా జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందక దుర్భర జీవితాలు గడుపుతున్నారని, దేశంలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోయాయని , జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో నిలిపివేసిన రైలు పాసులను పునరుద్ధరించాలని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ ఎస్ ఎన్ మూర్తిని, కమిటీ సభ్యులను జర్నలిస్టులు వివిధ పార్టీల నాయకులు సన్మానించారు.

# ప్రసాద్ కు జాతీయస్థాయి వీర్ జవాన్ దేశ సేవారత్న అవార్డు




కార్గిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశం కోసం త్యాగం చేసిన జవానులకు మదర్ థెరిసా ఫౌండేషన్ వారు అందజేసే “వీర్ జవాన్ దేశ సేవారత్న 2026 జాతీయ అవార్డు” ఆలేరు కు చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ కు ఆదివారం లభించింది. పోలీసు ఉద్యోగం చేస్తూనే సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ద్వారా గ్రామీణ ప్రాంతాల నుండి దేశానికి సైనికులను తయారు చేస్తున్న సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ సంస్థ ఫౌండర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ ముదిరాజ్ వ్యవహరిస్తున్నారు. ఈ జాతీయ అవార్డు ను ఆర్మీ జవానులకు మాత్రమే అందజేస్తారు కానీ తెలంగాణ పోలీసుగా ఉండి కూడా దేశానికి సైనికులను తయారు చేస్తున్నందుకు గాను ప్రసాద్ కు ఈ అవార్డు దక్కింది. పలువురు ప్రముఖులు,పోలీసు అధికారులు,రాజకీయ నాయకులు ప్రసాద్ కు అభినందనలు తెలిపి ఆయన కృషిని కొనియాడారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com